సమస్త ప్రక్షాళనం
ధర్మం నిలబడాలి.. సత్యం గెలివాలి..
SAMASTA PRAKSHALANAM TELUGU DAILY
Editor: J Bhaskar



ప్రచురణ : సంగారెడ్డి, సంపుటి : 01 సంచిక :110 సోమవారం 09-03-2026 పేజీలు : 12 వెల : 2/-




టీ20 ప్రపంచకప్ ఫైనల్లో టీమిండియా మరోసారి విశ్వరూపం చూపించింది. డిఫెండింగ్ ఛాంపియన్ భారత జట్టు చరిత్ర సృష్టించింది. స్వదేశంలో సంపూర్ణ ఆధిపత్యంతో రికార్డు స్థాయిలో మూడోసారి టీ20 ప్రపంచకప్‌ను కొల్లగొట్టింది. డిఫెండింగ్ ఛాంపియన్ భారత జట్టు చరిత్ర సృష్టించింది. స్వదేశంలో సంపూర్ణ ఆధిపత్యంతో రికార్డు స్థాయిలో మూడోసారి టీ20 ప్రపంచకప్‌ను కొల్లగొట్టింది. ఏకపక్షంగా సాగిన ఫైనల్లో అసలైన ఆటతో న్యూజిలాండ్‌ను చిత్తుగా ఓడించింది టీమిండియా. ఓపెనర్లు సంజూ శాంసన్(89), అభిషేక్ శర్మ(52), ఇషాన్ కిషన్(54)ల మెరుపులతో ప్రత్యర్థిని సగం దెబ్బతీసిన సూర్యకుమార్ యాదవ్ సేన.. బుమ్రా(4-15), అక్షర్ పటేల్(3-27) సంచలన బౌలింగ్‌తో పడగొట్టింది. పరుగు విజయంతో పొట్టి కప్‌లో మరే ఆతిథ్య జట్టుకు సాధ్యపడని విధంగా ప్రపంచకప్‌ను పట్టేసింది. ఈ విక్టరీతో కివీస్ ఫోబియాను.. నరేంద్ర మోడీ స్టేడియంలో ఫైనల్ భయాన్ని భారత్ అధిగమించింది.



# జయహో 'భారత్' - విశ్వవిజేతగా

# సూర్య సేన

- 2007, 2024 తర్వాత మూడోసారి టీ20 ప్రపంచకప్ కైవసం చేసుకున్న భారత్
- పొట్టి కప్‌ను డిఫెండ్ చేసుకున్న తొలి జట్టుగా టీమిండియా ప్రపంచ రికార్డు
- ఫైనల్లో న్యూజిలాండ్‌పై 96 పరుగుల తేడాతో ఘన విజయం
- బ్యాటింగ్‌లో సంజూ శాంసన్ (89), బౌలింగ్‌లో బుమ్రా (4/15) అద్భుత ప్రదర్శన
- అహ్మదాబాద్ వేదికగా 255 పరుగుల భారీ స్కోరు నమోదు చేసిన భారత్



స్వదేశంలో టీ20 ప్రపంచకప్‌లో ఫేవరెట్‌గా అడుగుపెట్టిన భారత్ ఛాంపియన్‌గా మురిసిపోయింది. లీగ్ దశను అజేయంగా ముగించి.. సూపర్ 8 తొలి మ్యాచ్‌లోనే దక్షిణాఫ్రికా చేతిలో 76 పరుగుల తేడాతో ఓడిన టీమిండియా అద్భుతంగా పుంజుకుంది. సంజూ శాంసన్(89) మెరుపులతో సెమీస్‌లో ఇంగ్లండ్‌ను చిత్తు చేసిన సూర్యకుమార్ యాదవ్ సేన ఫైనల్లోనూ పంజా విసిరింది. 255 పరుగులతో న్యూజిలాండ్‌ను భయపెట్టిన భారత జట్టు.. బౌలింగ్‌లోనూ ఇరగదీసింది. బుమ్రా(4-15), అక్షర్ పటేల్() విజృంభణతో ఆరంభం నుంచి వికెట్లు కోల్పోయిన కివీస్ ఏ దశలోనూ లక్ష్యం దిశగా సాగలేదు. అభిషేక్ శర్మ ఓవర్లో చివరి వికెట్‌గా వెనుదిరగగా.. టీమిండియా మూడోసారి టీ20 ఛాంపియన్‌గా నిలిచింది.

**అక్షర్ మ్యాజిక్..** ప్రపంచకప్ ఫైనల్లో భారత్ నిర్దేశించిన రికార్డు ఛేదనలోన్యూజిలాండ్ తడబమడింది. పవర్ ప్లేలోనే బంతి అందుకున్న అక్షర్ పటేల్(2-18) తొ ఓవర్లోనే డేంజరస్ ఫిన్ అలెన్(9)ను ఔట్ చేసి బ్రేకిచ్చాడు. ఆ తర్వాతి ఓవర్లో.. సిక్సర్ బాదిన గ్లెన్ ఫిలిఫ్స్(5)ను క్లీన్‌బౌల్డ్ చేసి కివీస్‌కు మరో షాకిచ్చాడీ ఆల్‌రౌండర్. అంతకుముందు ఓవర్లో బుమ్రా ఫైనల్ లెగ్ దిశలో బంతిని గాల్లోకి లేపిన రచిన్ రవీంద్ర(1)ను ఇషాన్ డైవింగ్ క్యాచ్‌తో పెవిలియన్ పంపాడు. పవర్ ప్లేలోనే మూడు బిగ్ వికెట్లు కోల్పోయిన న్యూజిలాండ్‌ను ఓపెనర్ టిమ్ సీఫర్ట్(52), మార్క్ చాప్‌మన్(3)లు ఆదుకోవాలనుకున్నా సాధ్యపడలే. వరుణ్ చక్రవర్తి ఓవర్లో సీఫర్ట్‌ను ఇషాన్ బౌండరీ క్యాచ్‌తో డగౌట్ చేర్చగా.. పాండ్యా ఓవర్లో బంతిని వికెట్ల మీదకు ఆడుకున్న చాప్‌మన్ వెనుదిరిగాడు. అంతే.. 72కే సగం వికెట్లు పడడంతో కివీస్ ఓటమి అంచున

మిగతా 2లో

# త్వరలోనే తెలంగాణలో ఉచిత స్కూటీలు




- విద్యార్థినులకు ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటీల పంపిణీ
- 2026 డిసెంబర్ నాటికి హైదరాబాద్‌లో 100 శాతం ఎలక్ట్రిక్ బస్సులు
- నగరంలోని డీజిల్ బస్సులు జిల్లాలకు తరలింపు
- ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుపై జీరో ట్యాక్స్ విధానం
- ప్రజాభవన్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

2లో



2లో

# ముర్మునే మాత్రమే కాకుండా దేశాన్ని, రాజ్యాంగాన్ని అవమానించింది బెంగాల్ సర్కార్

- గిరిజన సమాజానికి చెందిన ముఖ్యమైన కార్యక్రమాన్ని టీఎంసీ బహిష్కరించిందని అన్న ప్రధాని
- అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఒక రోజు ముందు తీవ్రంగా అవమానించిందని ఆరోపణ

## 'ముగ్గురు మహిళలు బాస్‌లుగా ఉన్న కుటుంబంలో పెరిగా'



2లో

## మహిళాభివృద్ధి కోసం 'స్వయం' బ్రాండ్... నేనే అంబాసిడర్‌గా ఉంటా: సీఎం చంద్రబాబు

2



## కొందరు నాయకులు వారి నీడను వారే నమ్మరు: కొండా సురేఖ




2లో

## రాష్ట్రపతి కార్యక్రమంలో ఎలాంటి ప్రోటోకాల్ ఉల్లంఘన జరగలేదు

2లో

## ఏ ఇంట్లో పుట్టినా మహిళలపై వివక్ష ఉంటుంది: జాగృతి అధ్యక్షురాలు కవిత



2లో

# జయహో 'భారత్' - విశ్వవిజేతగా సూర్య సేన



నిలిచింది. ఆ దశలో కెప్టెన్ మిచెల్ శాంట్నర్(43), డారిల్ మిచెల్(17 ) పరుగుల అంతరం తగ్గించేందుకు పోరాడారు. జేమ్స్ నీషమ్(8)ను స్లో యార్కర్‌తో బుమ్రా బౌల్డ్ చేశాడు. ఆ తర్వాతి బంతికే మ్యాట్ హెన్రీ(0)ని బౌల్డ్ చేసి హ్యాట్రిక్‌పై నిలిచాడు. కానీ.. ఫెర్గూసన్ సింగిల్ తీశాడు. కాసేపటికే అభిషేక్ ఓవర్లో జాకబ్ డఫ్ఫీ చివరి వికెట్‌గా వెనుదిరగడంతో 96 పరుగుల తేడాతో టీమిండియా జయకేతనం ఎగురవేసింది.

**శాంసన్, అభిషేక్ ఊచకోత**

ఫైనల్లో భారత టాపార్డర్ ఊచకోతకు న్యూజిలాండ్ బౌలర్లు బలైపోయారు. ఓపెనర్ అభిషేక్ శర్మ(52) ఫామ్ అందుకుంటూ అర్ధ శతకం బాదేయగా.. హ్యాట్రిక్ హాఫ్ సెంచరీతో సంజూ శాంసన్ (89) చెలరేగిపోయాడు. వీరిద్దరి మెరుపులతో కుదేలైన కివీస్ బౌలర్లను ఇషాన్ కిషన్(54) తుఫాన్ ఇన్నింగ్స్‌తో భయపెట్టాడు. జేమ్స్ నీషమ్(3-46) ఒకే ఓవర్లో మూడు వికెట్లతో కాస్త స్కోర్ తగ్గినా.. ఆఖర్లో శివం దూబే(26 నాటౌట్) మెరుపులతో భారత్ నిర్ణీత ఓవర్లలో 255 పరుగులతో కివీస్‌కు రికార్డు లక్ష్యాన్ని నిర్దేశించింది.

**ప్రపంచకప్‌లో మూడో హాఫ్ సెంచరీ.. అత్యధిక స్కోర్‌తో చరిత్ర సృష్టించిన శాంసన్..!**

ఝఱఅయబ ఝఎంశీఅ : పొట్టి ప్రపంచకప్‌లో శివాలెత్తిపోతున్న భారత ఓపెనర్ సంజూ శాంసన్ (ఝఱఅయబ ఝఎంశీఅ) చరిత్ర సృష్టించాడు. మెగా టోర్నీలో భీకర ఫామ్‌ను కొనసాగించిన ఈ చిచ్చరపిడుగు పొట్టి కప్ సెమీఫైనల్, ఫైనల్లో అర్ధ శతకం బాదిన మూడో ఆటగాడిగా అవతరించాడు. సూపర్ 8 చివరి మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై, సెమీఫైనల్లో ఇంగ్లండ్‌పై అర్ధ శతకంతో రెచ్చిపోయిన సంజూ.. ఫైనల్లోనూ హాఫ్ సెంచరీతో చెలరేగాడు. తద్వారా.. మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ, పాకిస్థాన్ వెటరన్ షాహిద్ అఫ్రిదిల సరసన చేరాడీ డాషింగ్ బ్యాటర్. ఫైనల్లో 89 పరుగుల వద్ద ఔటైన భారత స్టార్.. మార్లోనే శామ్యూల్స్(85 నాటౌట్), కేన్ విలియమ్సన్(85) అత్యధిక స్కోర్ రికార్డును బ్రేక్ చేశాడు. టీ20 వరల్డ్ కప్‌లో విధ్వంసక ఆటతో భారత్‌ను ఫైనల్ చేర్చిన సంజూ శాంసన్.. టైటిల్ పోరులోనూ గర్జించాడు. ఓపెనర్ అభిషేక్ శర్మతో కలిసి 92 పరుగులతో శుభారంభమిచ్చిన సంజూ.. వరుసగా మూడో అర్ధ శతకంతో రికార్డు నెలకొల్పాడు. పొట్టి ప్రపంచకప్ సెమీస్, ఫైనల్లో ఫిఫ్టీ కొట్టిన రెండో భారత అటగాడిగా చరిత్రపుటల్లో నిలిచాడీ పవర్ హిట్టర్. తొలుత పాకిస్థాన్ ఆటగాడు షాహిద్ అఫ్రిది 2009లో ఈ ఫీట్ సాధించగా.. 2014 ఎడిషన్‌లో విరాట్ కోహ్లీ నాకౌట్‌లో వరుస అర్ధ శతకాలు బాదాడు. ఇప్పుడు సంజూ వీరిద్దరి సరసన నిలిచాడు. మొత్తంగా.. ఈ టోర్నీ చరిత్రలో ఈ మైలురాయిని అందుకున్న ఏడో ఆటగాడిగా మరో రికార్డు పట్టేశాడు శాంసన్. ఈ జాబితాలో విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్ తర్వాత మూడో భారతీయుడు శాంసనే కావడం విశేషం. అందరికంటే ముందు మహేల జయవర్ధనే (2010), విరాట్ కోహ్లీ(2016, 2021), బాబర్ ఆజాం(2021), కేఎల్ రాహుల్(2021), కుశాల్ మెండిస్(2026), షహిబ్జద ఫర్హాన్(2026)లు మూడేసి అర్ధ శతకాలు బాదేశారు.

**సూర్య అరుదైన రికార్డ్**

ఈ విజయంతో 19ఏళ్ల టీ20 వరల్డ్‌కప్ చరిత్రలో సొంతగడ్డపై టీ20 వరల్డ్‌కప్ ముద్దాడిన తొలి కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ రికార్డు సృష్టించాడు. గతంలో ఏ కెప్టెన్ కూడా సొంత గడ్డపై టీ20 ప్రపంచకప్‌ను నెగ్గలేదు. ఇదివరకు టీమ్‌ఇండియా కూడా 2007లో సౌతాఫ్రికా (జొహెన్నస్‌బర్గ్), 2024 బర్బాడోస్ వేదికగా జరిగిన ఎడిషన్లలో ఛాంపియన్‌గా నిలిచింది.

**భారత్ రికార్డ్..**

తాజా విజయంతో వరుసగా రెండుసార్లు టీ20 వరల్డ్ కప్ నెగ్గిన జట్టుగా టీమ్‌ఇండియా రికార్డు సృష్టించింది. 2024లో రోహిత్ కెప్టెన్సీలో ఛాంపియన్‌గా నిలిచిన భారత్, తాజా ఎడిషన్‌లోనూ ట్రోఫీ ముద్దాడింది. గతంలో ఏ జట్టు కూడా వరుసగా రెండుసార్లు ఈ ట్రోఫీ నెగ్గలేదు. రెండేసిసార్లు నెగ్గిన వెస్టిండీస్ (2012, 2016), ఇంగ్లాండ్ (2010, 2022) కంటిన్యూగా విజయం సాధించలేదు. అలాగే కొట్టింది. టీమ్‌ఇండియాకు ఇది మూడో టీ20 వరల్డ్‌కప్ టైటిల్. దీంతో అత్యధిక టీ20 టైటిళ్లు నెగ్గిన జట్టుగానూ భారత్ రికార్డ్

# ముర్మునే మాత్రమే కాకుండా దేశాన్ని, రాజ్యాంగాన్ని అవమానించింది బంగాల్ సర్కార్

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బంగాల్ పర్యటనలో ప్రొటోకాల్ ఉల్లంఘనపై ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి స్పందించారు. దిల్లీలోని పలు ప్రాజెక్టులను ప్రారంభించిన మోదీ, అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఒక రోజు ముందు బంగాల్‌లోని టీఎంసీ ప్రభుత్వం రాష్ట్రపతిని తీవ్రంగా అవమానించిందని ఆరోపించారు. ఒక్క ముర్మునే మాత్రమే కాకుండా దేశాన్ని, రాజ్యాంగాన్ని కూడా అవమానించిందని మండిపడ్డారు.

గిరిజన సమాజానికి చెందిన ముఖ్యమైన కార్యక్రమాన్ని టీఎంసీ బహిష్కరించిందని అన్నారు. రాష్ట్రపతికి గౌరవం ఇవ్వడంలో బెంగాల్ ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. సంతాల్ గిరిజన సమాజానికి ఆ వేడుక ఎంతో ప్రాధాన్యం కలిగినదని, రాష్ట్రపతి ముర్ము కూడా గిరిజన సమాజం నుంచే వచ్చిన నాయకురాలని గుర్తుచేశారు. గిరిజనుల సంక్షేమం పట్ల ఆమెకు ప్రత్యేక శ్రద్ధ ఉందని తెలిపారు. "దేశం అంతా మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్న సమయంలో, రాష్ట్రపతికి తగిన గౌరవం ఇవ్వకపోవడం ఆందోళన కలిగించే విషయం. ఇది కేవలం ఒక వ్యక్తికి జరిగిన అవమానం మాత్రమే కాదు, దేశ రాజ్యాంగానికి, ప్రజాస్వామ్య విలువలకు జరిగిన అవమానం" అని ప్రధాని అన్నారు.

ఇక మహిళా సాధికారత దిశగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన లక్షపతి దీదీ కార్యక్రమాన్ని ప్రధాని ప్రస్తావించారు. కొన్ని సంవత్సరాల క్రితం మూడు కోట్ల మహిళలను లక్షపతి దీదీలుగా తీర్చిదిద్దుతామని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. అప్పట్లో చాలామంది దీనిని రాజకీయ హామీగా తీసుకున్నారని, అయితే ఇప్పుడు ఆ లక్ష్యాన్ని సాధించామని ప్రకటించారు. దేశవ్యాప్తంగా మూడు కోట్లకు పైగా మహిళలు లక్షపతి దీదీలుగా ఎదిగారని మోదీ తెలిపారు. మహిళల ఆర్థిక సాధికారత దేశ అభివృద్ధికి ఎంతో ముఖ్యమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు స్వయం ఉపాధి, స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా బలపడుతున్నారని పేర్కొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దేశ మహిళలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర అపారమని, సమాజాన్ని ముందుకు నడిపించడంలో వారు కీలక శక్తిగా నిలుస్తున్నారని అన్నారు. మహిళలు దేశానికి కొత్త శక్తిని అందిస్తూ అభివృద్ధి మార్గంలో ముందుకు తీసుకెళ్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దిల్లీ అభివృద్ధిపై కూడా ప్రధాని మాట్లాడారు. ఏడాది క్రితం దిల్లీ ప్రజలు కొత్త ఆశలు, సంకల్పంతో బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. అప్పటి నిర్ణయం ఫలితంగా రాజధానిలో అభివృద్ధి వేగంగా జరుగుతోందని పేర్కొన్నారు.

దిల్లీలో రూ.33,500 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించారు. అలాగే కొన్ని ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. నగర రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసే మెట్రో విస్తరణ పనులను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వంపై కూడా ప్రధాని విమర్శలు చేశారు. గత దశాబ్దంలో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, ప్రాజెక్టులు ఫైళ్లలోనే నిలిచిపోయాయని ఆరోపించారు. ఆప్ ప్రభుత్వాన్ని ఆపద ప్రభుత్వంగా పేర్కొంటూ, ప్రజల సమస్యల కంటే రాజకీయాలకే ప్రాధాన్యం ఇచ్చిందని అన్నారు. "దిల్లీకి ఏడాది క్రితం వచ్చిన ఆపద నుంచి విముక్తి చాలా అవసరం.

ఆ ప్రభుత్వం లేకపోతే మెట్రో ఫేజ్-4 ప్రాజెక్టు చాలా ముందే పూర్తయ్యేది. కానీ గత ప్రభుత్వం పనులు చేయకుండా సాకులు చెప్పడానికే పరిమితమైంది" అని మోదీ విమర్శించారు. ప్రస్తుతం దిల్లీలో అభివృద్ధి పనులు మిషన్ మోడ్‌లో జరుగుతున్నాయని తెలిపారు. యమునా నది శుభ్రత కోసం పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

పెరిఫెరల్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణంతో లక్షల వాహనాలు నగరంలోకి రావాల్సిన అవసరం తగ్గిందని వివరించారు. మెట్రో విస్తరణతో తూర్పు, ఈశాన్య దిల్లీ ప్రాంతాల ప్రజలకు ప్రయాణ సౌకర్యం మరింత మెరుగవుతుందని ప్రధాని తెలిపారు. అలాగే గాజియాబాద్, నోయిడా, ఫరీదాబాద్, గురుగ్రామ్ వంటి ఎన్సీఆర్ నగరాలకు ప్రయాణం సులభతరం అవుతుందని చెప్పారు.

# 'ముగ్గురు మహిళలు బాస్‌లుగా ఉన్న కుటుంబంలో పెరిగా'- విద్యార్థులతో రాహుల్

: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేరళ విద్యార్థులతో ముచ్చటించిన ఓ వీడియోను ఆదివారం తన యూట్యూబ్ ఛానల్‌లో పోస్టు చేశారు. అందులో రాహుల్ గాంధీ విద్యార్థులతో మాట్లాడుతూ, 'ముగ్గురు మహిళలు బాస్‌లుగా ఉన్న కుటుంబంలో తాను పెరిగానని' అన్నారు. సాధారణంగా పురుషుల కంటే మహిళే తెలివైన వారని ఆయన అభిప్రాయపడ్డారు. కొన్ని రోజుల క్రితం కేరళ కేరళలో లంచ్ ఇంటరాక్షన్ సమయంలో కొంత మంది విద్యార్థినులను కలిశానని, వారితో చాలా ఆసక్తికర సంభాషణ జరిగిందని పేర్కొన్నారు.

'ప్రతి విద్యార్థిని కలలు, ఉత్సుకత, ఆత్మవిశ్వాసం నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మహిళలు తమ సామర్థ్యాన్ని గుర్తించి, ఓపెన్ మైండ్‌తో ముందుకు సాగినప్పుడు, వారు అసాధారణ మార్పులను తీసుకురాగలరని ఇటువంటి సంభాషణలు మనకు గుర్తు చేస్తాయి' అని రాహుల్ అన్నారు. "ప్రతి మహిళ ఒక విశిష్టమైనది. వారికున్న సున్నితత్వం, అవగాహన, మేధస్సు (ఎమోషనల్ ఇంటెలిజెన్స్) సమాజానికి తగిన సమతుల్యతను, దిశానిర్దేశాన్ని అందిస్తాయి. మహిళలు తమదైన మార్గాల్లో చాలా ఓర్పుతో, దీర్ఘకాలిక దృక్పథంతో అధికారాన్ని కలిగి ఉంటారు. కాబట్టి వాళ్ల సమాజం విధించే పరిమితులకు లోబడకుండా, తమ గుర్తింపు, వ్యక్తిత్వం, ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు సాగేందుకు అవసరమైన ప్రతి హక్కును కలిగి ఉంటారు" అని ఆయన ఎక్స్‌లో మరో పోస్టు పెట్టారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేత మహిళలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. "మీ బలం, ధైర్యం, కలలు సమాజాన్ని సానుకూల భవిష్యత్తు వైపునకు నడిపించాలి" అని ఆకాంక్షించారు.కేరళలోని యువ విద్యార్థులతో ముచ్చటించడం తనకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని రాహుల్ పేర్కొన్నారు. "వారి ఆత్మవిశ్వాసం, తమ కలలపై ఉన్న నమ్మకం, మహిళలే మార్పునకు అంతిమ శక్తి అని నిరూపిస్తున్నాయి" అని అన్నారు. ఆ వీడియోలో రాహుల్ గాంధీ విద్యార్థినులతో సరదాగా ముచ్చటిస్తూ కనిపించారు."నేను మహిళలే బాస్‌లుగా ఉన్న కుటుంబంలో పెరిగాను. మా కుటుంబానికి మా నాన్నమ్మ ఇందిరా గాంధీ బాస్. ఈ టేబుల్ వద్ద ఉన్నట్లే, మా కుటుంబంలో కూడా ఎప్పుడూ మహిళలే ఎక్కువగా ఉండేవారు. చాలా వరకు పురుషుల కంటే మహిళలే బాగా తెలివైనవారు. పురుషులకు తొందరపాటు ఉంటుంది. పనికిరాని విషయాల్లో గుడ్డిగా వ్యవహరిస్తుంటారు. కానీ మహిళలు దీర్ఘకాలిక దృక్పథంతో ఆలోచిస్తారు. వారు నేరుగా అధికారాన్ని ప్రదర్శించకుండా, పరోక్ష పద్ధతుల్లో అధికారాన్ని ఉపయోగిస్తారు. అది చాలా ప్రభావవంతంగా ఉంటుంది."

- రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత

మరోవైపు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా లింగ సమానత్వంపై తనదైన రీతిలో స్పందించారు. 'బీఆర్ అంబేద్కర్ చెప్పినట్లు మహిళలు బాధపడడానికి కాదు, ఎదగడానికి జన్మించారు' అని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

"మహిళలు కేవలం అభివృద్ధిలో భాగస్వాములు మాత్రమే కాదు. వారు అభివృద్ధి చోదక శక్తులు. తమ విజ్ఞత, కరుణ, పట్టుదలతో సమాజాలను మరింత బలోపేతం చేస్తారు. బలమైన దేశాలను నిర్మిస్తారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల ధైర్యం, నాయకత్వం, సహకారాన్ని మేము కొనియాడుతున్నాం. సమానత్వం అనేది కేవలం ఆకాంక్షగా కాకుండా, ప్రతి మహిళకు జీవన వాస్తవంగా మారినప్పుడే నిజమైన ప్రగతి సాధ్యమవుతుంది."

- మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అధ్యక్షుడు

**ప్రియాంక గాంధీ విషెస్**

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ కూడా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. "ఈ మహిళా దినోత్సవం సందర్భంగా, ప్రతి మహిళ తన శక్తిని, హక్కులను, భవిష్యత్తును తీర్చిదిద్దుకోలిగే తన సామర్థ్యాన్ని గుర్తించాలి.

# రాష్ట్రపతి కార్యక్రమంలో ఎలాంటి ప్రోటోకాల్ ఉల్లంఘన జరగలేదు: సీఎం మమత

బంగాల్‌లో రాష్ట్రపతి పర్యటనకు సంబంధించిన వివాదం రాజకీయంగా మరింత వేడెక్కింది. రాష్ట్రపతి కార్యక్రమంలో ఎలాంటి ప్రోటోకాల్ ఉల్లంఘన జరగలేదని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పష్టం చేశారు. కార్యక్రమ నిర్వహణలో ఏమైనా లోపాలు ఉంటే వాటికి ప్రైవేట్ నిర్వాహకులు, ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆమె అన్నారు. అయితే పర్యటనలో అవమానం జరిగిందని ఆరోపిస్తూ బీజేపీ నేతలు తీవ్రంగా స్పందించారు. ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ప్రోటోకాల్ ఉల్లంఘన లేదన్న మమత

కోల్‌కతాలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మాట్లాడిన మమతా బెనర్జీ, రాష్ట్రపతి కార్యక్రమంలో ఎలాంటి ప్రోటోకాల్ ఉల్లంఘన జరగలేదని చెప్పారు. దేశంలో రాష్ట్రపతి పదవికి, రాజ్యాంగానికి తాము ఎప్పుడూ గౌరవం ఇస్తామని తెలిపారు. అలాగే కార్యక్రమానికి సంబంధించిన అన్ని వివరాలు రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయలేదని ఆమె ఆరోపించారు. ప్రైవేట్ నిర్వాహకులు, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్వహించిన ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో చెత్త సమస్య, గ్రీన్ రూమ్ లోపాలు, మహిళల కోసం సరైన టాయిలెట్లు లేకపోవడం వంటి సమస్యలు ఉంటే వాటికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించదని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మమతా బెనర్జీ ఒక ఫోటోను చూపిస్తూ బీజేపీపై విమర్శలు గుప్పించారు. ఆ ఫోటోలో ప్రధాని నరేంద్ర మోదీ కూర్చుని ఉండగా రాష్ట్రపతి నిలబడి ఉన్నారని ఆమె పేర్కొన్నారు. "మేం రాష్ట్రపతిని అవమానించే సంస్కృతి కలిగినవారు కాదు. రాష్ట్రపతిని అవమానించే సంస్కృతి బీజేపీదే" అని ఆమె వ్యాఖ్యానించారు. తాము ఎప్పుడూ రాజ్యాంగాన్ని తల్లిగా భావిస్తామని కూడా ఆమె అన్నారు. ఈ వివాదాన్ని రాజకీయంగా మలుస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రాన్ని లక్ష్యంగా చేసుకుని ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వాన్ని అపఖ్యాతి పాలుచేయాలనే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు.

ఇక ఈ ఘటనపై బీజేపీ నేతలు తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీ ఎంపీ ఖగేన్ ముర్ము మాట్లాడుతూ, రాష్ట్రపతిని అవమానించినందుకు ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ సమాజ గౌరవాన్ని కాపాడాలంటే సీఎం పదవి నుంచి తప్పుకోవాలని ఆయన అన్నారు. కేవలం క్షమాపణ చెప్పడం సరిపోదని కూడా వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి బంగాల్‌ను వ్యక్తిగత రాజ్యంలా పాలిస్తున్నారని, బాద్‌షాలా వ్యవహరిస్తున్నారని కూడా ఆయన విమర్శించారు.

బీజేపీ జాతీయ ప్రతినిధి సీఆర్ కేశవన్ కూడా ఈ అంశంపై స్పందించారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా జరిగిన ఘటనను అవమానకరమైన వ్యవహారంగా ఆయన పేర్కొన్నారు. సంతాలి అంతర్జాతీయ సదస్సుకు మొదట నిర్ణయించిన ప్రాంగణానికి అనుమతి ఇవ్వకుండా టీఎంసీ ప్రభుత్వం అడ్డంకులు సృష్టించిందని ఆయన ఆరోపించారు. రాష్ట్రపతి పట్ల ఈ విధమైన ప్రవర్తన ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన అన్నారు.

## త్వరలోనే తెలంగాణలో ఉచిత స్కూటీలు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని విద్యార్థినులకు తీపి కబురు అందించారు. చదువుకునే ఆడబిడ్డల ప్రయాణ కష్టాలను తీర్చడంతో పాటు, వారిని ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం తరఫున ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటీలను పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. ప్రజాభవన్‌లో ఘనంగా జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సీఎం.. మహిళా సాధికారతకు సంబంధించి పలు కీలక నిర్ణయాలను వెల్లడించారు. ఎన్నికల హామీ మేరకు... త్వరలోనే ఈ ఉచిత స్కూటీల పథకాన్ని అమలు చేస్తామని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని, డ్వాక్రా సంఘాల ద్వారా రుణాలు, గృహలక్ష్మి పథకం ద్వారా సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు అందిస్తూ ఆర్థికంగా అండగా నిలుస్తున్నామని గుర్తు చేశారు. ఇప్పుడు విద్యార్థినులకు ఉచిత స్కూటీలు ఇవ్వడం ద్వారా వారి విద్యకు, స్వావలంబనకూ మరింత తోడ్పాటు లభిస్తుందని పేర్కొన్నారు.

**హైదరాబాద్‌కు కాలుష్య విముక్తి..**

నగరాన్ని కాలుష్యరహితంగా మార్చేందుకు మరో భారీ నిర్ణయాన్ని సీఎం ప్రకటించారు. హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దడంలో కాలుష్యమే పెద్ద అడ్డంకిగా మారిందని, ఇది నాన్ లివింగ్ సిటీగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే 2026 డిసెంబర్ నాటికి హైదరాబాద్‌లో 100 శాతం ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తెస్తామని ప్రకటించారు. డిసెంబర్ 9వ తేదీలోపు నగరంలో డీజిల్ బస్సులు కనిపించవని, ప్రస్తుతం ఉన్న డీజిల్ బస్సులన్నింటినీ జిల్లాలకు తరలిస్తామని తెలిపారు.

నగర ప్రజల కోసం ఏసీ ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెడతామన్నారు. అంతేకాకుండా, నగరంలో తిరిగే పెట్రోల్, డీజిల్ ఆటోలను కూడా ఎలక్ట్రిక్ వాహనాలుగా మారుస్తామని చెప్పారు. ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేస్తే 'జీరో ట్యాక్స్' విధిస్తామని, ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కాలుష్య కారక పరిశ్రమలను వెలుపలికి తరలిస్తామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

**మహిళా జర్నలిస్టులకు సత్కారం..**

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా మీడియా నిలుస్తోందని, ఆ వారధికి సారథులుగా ఉన్న మహిళా జర్నలిస్టులను సత్కరించుకోవడం సంతోషంగా ఉందని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ మహిళా జర్నలిస్టులను ఘనంగా సత్కరించారు. వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన మహిళలకు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు డిజిటల్ కరెన్సీ రూపంలో కానుకలు అందజేశారు. రెండేళ్ల ప్రజాపాలనలో వచ్చిన మార్పులకు ఆడబిడ్డలే ప్రత్యక్ష సాక్షులని, తన ప్రభుత్వానికి వారే బ్రాండ్ అంబాసిడర్లని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు.

## ఏ ఇంట్లో పుట్టినా మహిళలపై వివక్ష ఉంటుంది: జాగృతి అధ్యక్షురాలు కవిత

పెద్దకులం, చిన్నకులమంటూ ఏదీ లేదని మహిళలందరిదీ ఒకే కులమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఏ ఇంట్లో పుట్టినా సరే వారిపై వివక్ష ఉంటుందని అన్నారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. 'గివ్ హర్ స్పేస్' పేరిట పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 'స్టాండ్ విత్ హర్' కాదు, 'గివ్ హర్ స్పేస్' జాగృతి నినాదమని వెల్లడించారు.కేవలం మహిళా దినోత్సవం రోజే కాదని, ప్రతిరోజు మహిళని గౌరవించాలని ఆమె సూచించారు. మహిళను తండ్రి, భర్త, అన్న ఇలా అందరూ తక్కువగానే చూస్తారని ఆవేదన వ్యక్తం చేశారు.మహిళలు లేకుండా తెలంగాణ ఉద్యమమే లేదని ఆమె పేర్కొన్నారు. సామాజిక తెలంగాణ సాధనలోనూ వారి పాత్ర కీలకమని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహిళలపై నేరాలు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలకు 33 శాతం సీట్ల రిజర్వేషన్ సాధనతో జాగృతి చరిత్ర సృష్టించిందని అన్నారు.

## కొందరు నాయకులు వారి నీడను వారే నమ్మరు: కొండా సురేఖ ఆసక్తికర వ్యాఖ్యలు

కొన్ని నియోజకవర్గాల్లో నాయకులు తమ నీడను వారే నమ్మలేని పరిస్థితి ఉంటుందని తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ అన్నారు. కాంగ్రెస్ పార్టీలో పలువురు నాయకుల చేరికల సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వారి నీడను వారే నమ్మని వారు వాళ్లు పని చేయరు మరొకరిని పనిచేయరని విమర్శించారు. అలాంటి వారి వల్ల పార్టీ నష్టపోతుందని, ప్రజలు కూడా నష్టపోతారని మంత్రి వ్యాఖ్యానించారు.నమ్మకమైన కార్యకర్తలు ఉన్నప్పుడే ఆ నాయకుడు ప్రశాంతంగా ఉండగలగుతారని అన్నారు. తన వెంట అలాంటి కార్యకర్తలు ఉన్నారని తెలిపారు. కొన్ని నియోజకవర్గాల్లో వాళ్ల నీడను వాళ్లు నమ్మలేని పరిస్థితి ఉందని అన్నారు. పని చేయని ఎమ్మెల్యేలు, ఇంకొకరికి అడ్డుపడే ఎమ్మెల్యేల వద్దకు వెళ్లడం ఇష్టం ఉండదని అన్నారు. వాస్తవానికి అలాంటి వారి కారణంగా పార్టీ నష్టపోతోందని అన్నారు. కాగా, ఆమె పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిని ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేసినట్లుగా భావిస్తున్నారు.

## మహిళాభివృద్ధి కోసం 'స్వయం' బ్రాండ్... నేనే అంబాసిడర్‌గా ఉంటా: సీఎం చంద్రబాబు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అమరావతిలోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. సభకు భారీగా తరలివచ్చిన మహిళలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. తాను, ప్రధాని నరేంద్ర మోదీ, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ముగ్గురం కలిసి మహిళల అభ్యున్నతికి, వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. సృష్టికి మూలం మహిళ అని, ప్రేమ, త్యాగం, కష్టానికి వారు ప్రతిరూపమని కొనియాడారు. తెలుగింటి ఆడబిడ్డలకు, దేశంలోని మహిళలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు.సీఎంగానే కాకుండా ఒక అన్నగా, తండ్రిగా ఆడబిడ్డలను ప్రోత్సహించి ఉన్నత స్థానాలకు తీసుకురావడానికి తన సర్వశక్తులూ ఒడ్డుతానని చంద్రబాబు హామీ ఇచ్చారు. 2019-24 మధ్య కాలంలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని, దానివల్ల తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు తాను, మోదీ, పవన్ కల్యాణ్ కలిసి పేదలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని, డ్వాక్రా, మెప్మా సంఘాలకు పూర్వ వైభవం తీసుకురావడమే తమ ఆలోచన అని పునరుద్ఘాటించారు. మహిళలకు న్యాయం చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆయన అన్నారు."మా ఆడబిడ్డలు తయారుచేసే వస్తువులకు ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకురావాలనే లక్ష్యంతో 'స్వయం' బ్రాండ్‌ను ప్రారంభించాం. ఈ బ్రాండ్‌కు నేనే బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటాను. నాణ్యత, ప్యాకేజింగ్, టెక్నాలజీ వంటి అంశాల్లో ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది. ప్రస్తుతం రాష్ట్రంలో 84 లక్షల మందికి పైగా డ్వాక్రా సభ్యులున్నారు. వారందరినీ ఆర్థికంగా ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే మా సంకల్పం" అని వివరించారు. ఇప్పటికే లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలు ఉన్నారని, రాబోయే ఏడాదిలో మరో 5 లక్షల మందిని చేర్చి మొత్తం 6 లక్షల మందితో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలుపుతామని ధీమా వ్యక్తం చేశారు. మహిళలు తయారు చేసే వస్తువులను వారే వినియోగించుకుంటే దాదాపు మూడున్నర కోట్ల మంది వినియోగదారులు ఏర్పడతారని, ఇది మార్కెటింగ్‌కు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.

ఈ సందర్భంగా ఆయన పలువురు మహిళా ప్రముఖులను ప్రశంసించారు. దేశానికి రాష్ట్రపతిగా గిరిజన మహిళ ద్రౌపది ముర్ము, ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ సమర్థవంతంగా పనిచేస్తున్నారని అన్నారు. వచ్చిన ఆదాయాన్ని సమర్థంగా వినియోగించి కుటుంబాన్ని నడిపే మహిళలే నిజమైన ఆర్థిక మంత్రులని చంద్రబాబు అభివర్ణించారు. త్వరలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు కూడా ప్రధాన న్యాయమూర్తిగా ఒక మహిళ రాబోతున్నారని తెలపడం సంతోషంగా ఉందన్నారు.

దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌ను గుర్తుచేసుకుంటూ, ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి చట్టం చేసిన ఘనత ఆయనదేనని చంద్రబాబు అన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టింది, మహిళల కోసం ప్రత్యేకంగా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసింది కూడా ఎన్టీఆరే అని గుర్తుచేశారు. తాను గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉద్యోగాలు, కళాశాలల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించానని, ఆ నిర్ణయం వల్లే నేడు ఐటీ వంటి రంగాల్లో మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారని వివరించారు. భవిష్యత్తులో చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు రాబోతున్నాయని, ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని రాజకీయాల్లోకి రావడానికి మహిళలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.మహిళల భద్రత విషయంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏమాత్రం రాజీపడదని చంద్రబాబు తేల్చిచెప్పారు. "ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే, అదే వారికి చివరి రోజు అవుతుంది. అలాంటి దుర్మార్గులను కఠినంగా హెచ్చరిస్తున్నా. మీ భద్రతకు చంద్రన్న ఉన్నంతవరకు భయపడాల్సిన అవసరం లేదు," అని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్ర హోంమంత్రిగా కూడా ఒక మహిళే (అనిత) ఉన్నారని, ఎక్కడ సమస్య ఎదురైనా తక్షణమే స్పందిస్తారని గుర్తుచేశారు.ఇదే సమయంలో, రాష్ట్రంలో జనాభా తగ్గుదలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. "ఒకప్పుడు 'ఒక బిడ్డ ముద్దు, ఇద్దరు ఓకే, ముగ్గురు వద్దు' అన్నాను.

# మహిళా జర్నలిస్టుగా రాణిస్తున్న మంజులా రెడ్డి



**మహిళా శక్తికి అద్దం పడుతున్న వైనం. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రముఖుల ప్రశంసల వర్షం...**

**కుత్బుల్లాపూర్, మార్చ్ 08,సమస్త ప్రక్షాళనం ప్రతినిధి :**–వికారాబాద్ జిల్లా, తాండూర్ గ్రామానికి చెందిన ఈట్లపురం మంజులా రెడ్డి గత 12 సంవత్సరాలనుండి మేడ్చల్ జిల్లా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కుటుంబ సభ్యులతో నివాసముంటూ వివిధ తెలుగు వార్త దినపత్రికల్లో పనిచేస్తూ మహిళా జర్నలిస్టుగా రాణిస్తున్నారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంజులా రెడ్డి పై ప్రత్యేక కథనం...ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అధిక సంఖ్యలో పాత్రికేయులు నెలవై ఉన్నారు. అందులో మహిళా జర్నలిస్టు మంజులా రెడ్డి గత 12 సంవత్సరాలనుండి వివిధ దినపత్రికల్లో నియోజకవర్గ ప్రతినిధిగా పనిచేస్తూ మహిళా లోకానికే ఆదర్శంగా నిలుస్తున్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ అటు ప్రభుత్వానికి, ఇటు ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. సమాజంలో మహిళల సాధికారత, న్యాయం, సమానత్వం కోసం నిరంతరం కృషి చేస్తూ వార్తా రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. ధైర్యవంతురాలైన మంజులా రెడ్డి తన దృష్టికి వచ్చిన సమస్యలను, కుంభకోణాలను విశ్లేషణాత్మకంగా, లోతుగా పరిశీలించి విచారణ జరిపి అట్టి వార్తలను ప్రచురించడం ఆమె నిబద్ధతకు అద్దశీ పడుతుంది. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ... సమాజంలో జరుగుతున్న సమస్యలను ధైర్యంగా వెలుగులోకి తీసుకొస్తూ ప్రజలకు న్యాయం చేకూర్చేలా పనిచేస్తున్న మహిళా పాత్రికేయురాలు మంజులా రెడ్డి మహిళా సమాజానికి ఆదర్శమని కొనియాడారు. ముఖ్యంగా నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ వాటిని పరిష్కరించేదిశగా కృషిచేయడంలో మంజులా రెడ్డి పాత్ర ప్రశంసనీయం అని పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున మహిళా శక్తిని ప్రతిబింబించేలా, పాత్రికేయ రంగంలో ముందంజలో నిలుస్తున్న మంజులా రెడ్డి నీ పలువురు అభినందిస్తున్నారు.

# గ్రామీణ ప్రాంత శ్రామిక మహిళల ఉపాధిని దెబ్బతీసే బీ జే పీ మోడీ ప్రభుత్వం కుట్రలను తిప్పికొట్టాలి.

**గ్రామీణ పేదలను ఉపాధికి దూరంచేసే బీ జే పీ మోడీ ప్రభుత్వం ముందుకు తెచ్చిన వీ బీ జీ రామ్ జీ పథకాన్ని,మోడీ ప్రభుత్వ కుట్రలను త్రిప్పి కొట్టాలి.**

**ప్రగతిశీల మహిళా సంఘం(పీ ఓ డబ్ల్యూ) రాష్ట్ర కార్యదర్శి వై. గీత గ్రామీణ శ్రామిక మహిళలకు పిలుపు.**




**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. మార్చ్ 08./** వికారాబాద్ జిల్లా కేంద్రం పాత ఐసిడిఎస్ ఆవరణలో లో అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినంను ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే వి బి జీ రామ్ జీ పథకానికి వ్యతిరేకిస్తూ జిల్లా స్థాయి సదస్సు జరిగింది.సదస్సుకు పీ ఓ డబ్ల్యూ జిల్లా కమిటీ సభ్యురాలు ఏ ప్రభావతి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా వై గీత మాట్లాడుతూ, కేంద్రంలో నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని ఆర్ఎస్ఎస్–బిజెపి నాయకత్వాన ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలపై తన పాసిస్టు దాడిని తీవ్రతరం చేయడమే కాకుండా కనీసం శ్రమ మీద ఆధారపడి జీవించలేని పరిస్థితికి ప్రజలను నెట్టివేస్తుందని,అందులో భాగమే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దుకు పూనుకున్నదని ఆ నేపథ్యంలోనే ముందుకు వచ్చిన విబి జీరాంజీ పథకమని, ఈ పథకం అమలు మూలంగా దేశంలో, తెలంగాణ రాష్ట్రంలో లక్షలాదిమంది గ్రామీణ పేదలు,శ్రామిక మహిళలు ఉపాధిని కోల్పోతారని ఈ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు, మహిళలు ముందుకు రావాలని కోరారు.నేడు మహిళల రక్షణ కోసమని చెప్పబడుతున్న నిర్భయ,అభయ,దిశ తదితర ఎన్ని చట్టాలు వచ్చినా మహిళలపై,పసిపిల్లలపై, వృద్ధులపై,ఉద్యోగులపై, చివరికి ప్రాణాపాయం నుంచి కాపాడే మహిళా డాక్టర్ల పై గ్యాంగ్ రేఫ్ లు,మర్డర్ లు జరుగుతుంటే పాలకులకు ఎంత మాత్రం సిగ్గనిపించడంలేదని విమర్శించారు.కులం పేరుతో దళితులను హత్యలు చేస్తున్నారని,బడిలో, గుడిలో దళితులకు స్థానం లేదని పసిపిల్లలను నెలకేసి కొట్టి చంపడం అనాగరిక కాలంలో కూడా జరిగి ఉండదని,అగ్రవర్ణాలు పరువు హత్యలకు పాల్పడుతుంటే నివారణ చర్యలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు.మత మూఢత్వం మనిషిలో ప్రవేశిస్తే మానవత్వమనేదే ఉండదని,మనిషి అన్నీ మరిచిపోయి అనాగరికుడుగా మారుతాడని,మానవత్వమే లేకుంటే మనిషి మనుగడ కష్టమని ఇలాంటి విధానాలకు వ్యతిరేకంగా మహిళలు పోరాటాలోకి ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం(పీ ఓ డబ్ల్యూ)జిల్లా నాయకురాలు పద్మమ్మ, సరిత, లక్ష్మి, సునీత, ముని, ఎం ఆర్ పి ఎస్ నాయకురాలు పుష్పలత మరియు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మహిళలు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా కృషి విజ్ఞాన కేంద్రం లో ఫుడ్ ప్రాసెసిశీగ్ ల్యాబ్ ను ప్రారంభించిన బండి సంజయ్





**సమస్త పక్షాళ నం మెదక్ జిల్లా కౌడిపల్లి మార్చి 8/** నర్సాపూర్ నియోజకవర్గంలోని తునికి గ్రామంలో కృషి విజ్ఞాన్ కేంద్ర వాల్యూ ఎడిషన్ ఫుడ్ ప్రాసెసింగ్ ల్యాబ్ అండ్ ఫార్మర్స్ హాస్టల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రివర్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ గారికి మరియు మెదక్ ఎంపీ శ్రీ రఘునందన్ రావు గారికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ గారు గొంగడితో సన్మానం చేయడం జరిగింది..

**కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం యుద్ధం పేరుతో భారిగా పెంచిన వంటగ్యాస్ ( గృహ అవసరాలకు, ఒక్కో సిలిండర్ పై 60/- రూ, వ్యాపార సిలెండర్ 114.50/- రూ) ధరలను వెంటనే తగ్గించాలని, బి ఆర్ ఎస్ పార్టీ బి ఆర్ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, టైగర్ కృష్ణయ్య.**



**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. మార్చి 8 /**ఇరాన్, ఇజ్రాయిల్, అమెరికా, యుద్ధం జరుగుతున్నప్పటికీ, వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచాబోమని చెప్పిన బిజెపి ప్రభుత్వం , ఇంతా భారీమొత్తంలో వంటా గ్యాస్ ధరలను పెంచడం దేశప్రజలను మోసం చేయడమేనని, కృష్ణయ్య విమర్శించారు. యుద్ధం కారణంగా పెరిగిన క్రూడాయిల్ ధరలను సాకుగా చూపి, ప్రత్యామ్నాయ మార్గాలను చూడకుండా ,బిజెపి ప్రభుత్వం ప్రజలపై పెను భారం వేసిందని విమర్శించారు. యుద్ధం ఇంకా కొన్ని రోజులు ఇలాగే కొన సాగితే పెట్రోలు, డీజిల్ .ధరలు భారీగా పెరిగి. రవాణా రంగం పై పెను భారం పడుతుందని, దాని ప్రభావంతో నిత్యావసరాల ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందని, కృష్ణయ్య ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా చమురు, క్రూడాయిల్, ధరలు పెరుగుతున్న నేపథ్యంలో లికేంద్రంలోనీ బిజెపి ప్రభుత్వం ధరలు పెంచకుండా ప్రత్యనుమయ మార్గాలను చూడాలని, ఇతర దేశాలనుండి, చమురు దిగుమతి చేసుకోవాలని, దేశా ప్రజలకు, ఇబ్బంది కలగ కుండా ప్రజలపై భారం పడకుండా చూడాలానీ కృష్ణయ్య సూచించారు. ఇప్పటికే బిజెపి ప్రభుత్వం నిత్యావసరాల ధరలను భారీగా పెంచిందని, పేద, మధ్య తరగతి ప్రజలపై భారం వేసిందని విమర్శించారు. పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచకుండా చూడాలని, కృష్ణయ్య డిమాండ్ చేశారు లేనిచో బి ఆర్ ఎస్ పార్టీ ప్రజల ప్రక్షాన నిలబడి ఆందోళనా – పోరాటాలు, చేస్తామని హెచ్చరించారు.

**కేంద్ర బిజెపి ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తక్షణమే ఉపసంహారించాలి సిపిఎం వికారాబాద్ జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్.**

**జైదు పల్లి గ్రామంలో సిపిఎం నిరసన ధర్నా.**



సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. మా ర్చి 08/ వికారాబాద్ :గ్యాస్ సిలిండర్ల ధరలను పెంచుతూ 60 వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై వేయడాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్, ఐద్వా జిల్లా కార్యదర్శి అనసూయ, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి అక్బర్ లు డిమాండ్ చేశారు. ఇరాన్ పై ఇజ్రాయిల్ అమెరికా చేస్తున్న యుద్ధం పేరుతో చమురు నిల్వల కొరత ఉండనున్నదనే సాకుతో గ్యాస్ ధరలు పెంచడం వల్ల ఇతర నిత్యవసర వస్తువుల ధరలు పెరగనున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పెంచినగ్యాస్ సిలిండర్ల ధరలను తక్షణమేరద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు నేడు నిరసన కార్యక్రమం చేపట్టింది. దీనికి ఆయన హాజరై మాట్లాడుతూ విశ్వ గురువును అని తనకు తాను చెప్పుకునే నరేంద్ర మోడీ యుద్ధాన్ని ఎందుకు ఆపలేకపోయారని దుయ్యబట్టారు. అమెరికా చెప్పు చేతల్లో మన దేశ సార్వభౌమాధికారాన్ని తాకట్టు పెట్టారని విమర్శించారు. రానున్న రోజుల్లో ఇరాన్ పై యుద్ధం కొనసాగితే పెట్రోల్ డీజిల్ ధరలు కూడా పెంచనున్నారని చెప్పారు. బిజెపి ప్రభుత్వం గ్యాస్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ పిలుపునిచ్చిందని పేర్కొన్నారు. అమెరికా ఏది చెబితే అది వినే విధంగా మన బలహీన ప్రధాని మోడీ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. చమురు దిగుమతులు చేసుకోవద్దని అమెరికా అధ్యక్షుడు ట్రంపు చెపుతుండగా ఆయనకు మోడీమోకరిళుతున్నారని అన్నారు. ఈ విషయాలను గ్రహిస్తూ ఉన్న దేశ ప్రజలు ఆర్ఎస్ఎస్, బీజేపీ నాయకులను నిలదీయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఆనసూయ వెంకటమ్మ సుక్కమ్మ లక్ష్మీ స్వరూప స్పందన అనసూయ సునంద సావిత్ర అనన్య అనంత బి యాదమ్మ ఉగ్గు శాంతమ్మ పద్మమ్మ శేఖర్ పవన్ మహిళలు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవం లో పాల్గొన్న వికారాబాద్ మున్సిపల్ చైర్మన్ గడ్డం అనన్య.





**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. మార్చి 08/** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం వికారాబాద్ మున్సిపల్ పరిధి సాకేత్ నగర్ లోని గౌలికర్ ఫంక్షన్ హాల్లో వికారాబాద్ జిల్లా ఎస్.పి స్నేహ మెహ్రా ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య మరియ వికారాబాద్ మున్సిపల్ మహిళ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారితకు  కృషి

**-జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్**

**సమీండ్ల వాణి శ్రీనివాస్**

**-నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం**

**ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు**





:మహిళా సాధికారితకు ప్రభుత్వం కృషి చేస్తోందని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ అన్నారు.మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు క్యారంగుల అరుణ ఆధ్వర్యంలో సభ్యులు మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చైర్పర్సన్ వాణి మాట్లాడుతూ  నేటి సమాజంలో మహిళలు ప్రతి రంగంలో తమ ప్రతిభను చాటుతూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. మహిళా సాధికారితకు విద్య ఎంతో కీలకమన్నారు.జిల్లా కలెక్టరెట్ లో అదనపు కలెక్టర్ బి ఎస్ లత ను అరుణ, సభ్యులు కలిసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సన్మానం చేసి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగారామకృష్ణ డిగ్రీ కళాశాలలో కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్  సమిండ్ల వాణి శ్రీనివాస్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నారాయణ,సతీష్ కుమార్, రాజు, భాగ్య, విజయ, లక్ష్మి, గీత, రజిత, సాకేతా, మల్లేశం, మమత, జల, సుజన, లావణ్య, లయాప్రియ, గంగభవాని, సతీష్, లహరి, మరియా, ఇంద్రజ, శ్రావణి, స్వప్న, పద్మ, శాంత, మంజుల, లత లాస్యప్రియ తదితరులు పాల్గొన్నారు.న వెళ్తే ఆరోగ్య సమస్యలు వస్తాయి అని అన్నారు. ప్రజలు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని అన్నారు.వికారాబాద్ కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్తను వేయవద్దని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే రోగాలు రావని విషయాన్ని ప్రజలు గుర్తు చేసుకోవాలని అన్నారు. అనంతరం మున్సిపల్ కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 23 వార్డు కౌన్సిలర్ విశ్వనాథం రాఘవేందర్ కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ ,రెడ్యానాయక్  నాయకులు కృష్ణ శానిటరీ ఇన్స్పెక్టర్లు మెప్మా వెంకటేష్ అధికారులు  ఆఫీసర్ లు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా కేంద్రంలో

# ఘనంగా అంబేద్కర్ స్మరణ కార్యక్రమం





జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహించే అంబేద్కర్ స్మరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ కార్యవర్గ సభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం 9.30 గంటలకు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ జేఏసీ జగిత్యాల అధ్యక్షుడు మానాల కిషన్ పూలమాలలు వేసి నివాళులు అర్పించి సేవలను స్మరించారు.ఈ సందర్భంగా నల్ల శ్యామ్ మాట్లాడుతూ డా. బాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికి అందించిన సమానత్వం, న్యాయం, సామాజిక సంస్కరణల ఆలోచనలు మరియు ఆశయాలను భవిష్యత్ తరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ప్రతి ఆదివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అంబేద్కర్ ఆలోచనలు విస్తృతంగా ప్రజల్లోకి చేరేందుకు ప్రతి ఆదివారం నిర్వహించే ఈ కార్యక్రమానికి అందరూ స్వచ్ఛందంగా హాజరుకావాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అంబేద్కర్ న్యాయశాఖ మంత్రిగా ఉన్న సమయంలో మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలనే ఉద్దేశంతో బిల్లును ప్రవేశపెట్టారని, అది ఆమోదం పొందకపోవడంతో తన పదవికి రాజీనామా చేసిన మహనీయుడని పేర్కొన్నారు. మహిళలకు పని గంటలు, రక్షణలు, వేతనాల్లో సమానత్వం తీసుకురావడంలో అంబేద్కర్ చేసిన కృషి గొప్పదని అన్నారు.

ముఖ్య అతిథి మాట్లాడుతూ రాచరికం, బ్రిటిష్ పాలనలో బహుజనులు అనుభవించిన కష్టాలు, అన్యాయాలను స్వతంత్ర భారతదేశంలో తొలగించాలనే లక్ష్యంతో అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించి దేశానికి అత్యుత్తమ మార్గదర్శకాన్ని అందించారని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాలకు రక్షణ కల్పించేలా రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడి ఖ్యాతిని ఎవరూ ఆపలేరని తెలిపారు. అయితే రాజ్యాంగం అమలులోకి వచ్చిన తరువాత ఆధిపత్య కులాలు చట్టంలోని లోపాలను ఉపయోగించి బహుజనులను అణచివేస్తున్నాయని విమర్శించారు.బహుజనులు ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవద్దని, కేసుల పాలవకుండా సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. జగిత్యాల జిల్లాలో ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు పెద్దమనసుతో చర్చించి పరిష్కరించుకోవాలని అన్నారు. బహుజనులు ఐక్యంగా ఉండి తమ బలం పెంచుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హరి అశోక్ కుమార్ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు, పెన్షనర్స్ అండ్ సీనియర్ సిటిజన్ జిల్లా అధ్యక్షుడు, తక్కళ్ళ దేవయ్య మట్టిపూలు పత్రిక సంపాదకుడు, ఆనంతుల కాంతారావు తెలంగాణ శక్తి ఎడిటర్, నకుమల్ల రాజు, కండ్లపల్లి రాజు, చిట్యాల నారాయణ, వానరాసి తిరుమలయ్య, బొల్లం ప్రభాకర్, రుద్ర మనోహర్, దుర్గం మోహన్, దాసరి లచ్చయ్య సిరికొండ మాజీ సర్పంచ్, దాసరి ప్రవీణ్, బంద్ర శ్రీనివాస్, ముద్దమల్ల ఆనంద్, ప్రవీణ్ కుమార్ (డాడీ) జాతీయ మాల క్రిస్టియన్ అధ్యక్షుడు, దుమాల గంగాధర్ జిల్లా దళిత సంఘాల సీనియర్ నాయకుడు, కంటె అంజయ్య పట్టణ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి, సంకె మహేష్, గంగం జలజ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు, బక్కశెట్టి లక్ష్మి, క్యాస జైపాల్ రెడ్డి న్యాయవాది పాల్గొన్నారు.



## ఇరుగురాల భాగ్యలక్ష్మిని సన్మానించిన బత్తుల శంకర్

## మహిళా జర్నలిస్టుగా రాణిస్తున్న మంజులా రెడ్డి

పెద్ద పల్లి Sc, st అట్రాసిటీ కమిటీ మెంబెర్, దీపం గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్. ాజశ్రా రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు ఇరుగురాల భాగ్యలక్ష్మీ ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన వీరిని మహిళా దినోత్సవం రోజున సత్కరించడం గర్వకారణమని  సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ఆర్జీ 3 వైస్ ప్రసిడెంట్  బత్తుల శంకర్ అన్నారు .ఈసందర్భంగా ఆమెను ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో శంకర్ దయాల్ శర్మ సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ఏ ఎల్ పి ఫిట్ సెక్రటరీ పాల్గొన్నారు

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## మాజీ మున్సిపల్ చైర్పెర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్





ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పేర్కొన్నారు. ఆదివారం మాజి మున్సిపల్ ఛైర్పర్సన్ నివాసంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా మాజీ ఛైర్పర్సన్ మాట్లాడుతూ..మహిళలను అన్ని రంగాల్లో గుర్తిస్తేనే సమాజం అభివృద్ధి చెందుతుందని సూచించారు.మహిళల అభివృద్ధితోనే  దేశాభివృద్ధి సాధ్యమని, మహిళలు అన్ని రంగాల్లో ముందుంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

## వెల్గొండ ఆర్యవైశ్య సంఘ భవన భూమి పూజ

## కార్యక్రమంలో పాల్గొన్న వేముల సుభాష్



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామంలో ఆర్యవైశ్య సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ గారు ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.సంఘ భవనం నిర్మాణం ద్వారా సమాజానికి ఐక్యత పెంపొందుతుందని, సామాజిక కార్యక్రమాలకు ఇది కేంద్రంగా నిలుస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నగునూరి నర్సగౌడ్, బుగ్గారం గ్రామ సర్పంచ్ నక్క రాజవ్వఉరాజయ్య, చిన్నాపూర్ ఉపసర్పంచ్ చట్ట శ్రీనివాస్ పాల్గొని సంఘ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఆర్యవైశ్య సంఘం చేపట్టిన ఈ నిర్మాణ కార్యక్రమం సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని వారు పేర్కొన్నారు.కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు చెట్ల పవన్, ప్రధాన కార్యదర్శి పైడి సత్యనారాయణ, కోశాధికారి కొత్తపెల్లి గంగాధర్, ఉపాధ్యక్షులు ఎలగందుల శ్రీకాంత్, మల్యాల శంకర్ తదితర సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.భూమి పూజ అనంతరం సంఘ సభ్యులు భవనం నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి సమాజ సేవకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాలని సంకల్పం వ్యక్తం చేశారు.

## మృతి చెందిన కుటుంబాలను

## పరామర్శించిన బాధినేని రాజేందర్



 బుగ్గారం మండల కేంద్రానికి చెందిన మాజీ ఆటో యూనియన్ అధ్యక్షులు కప్పల శంకర్ అనారోగ్యంతో మృతి చెందగా, బుగ్గారం గ్రామంలో జరిగిన ఆయన అంత్యక్రియలకు బుగ్గారం తాజా మాజీ జడ్పీటీసీ, ధర్మపురి మాజీ ఎంపీపీ, సింగిల్ విండో చైర్మన్ బాధినేని రాజేందర్  హాజరై పూలమాల వేసి నివాళులర్పించి మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం వెల్గొండ గ్రామ మాజీ సర్పంచ్ కొండపెల్లి సంతోషిరావు తల్లి ఇటీవల మృతి చెందగా, వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.ఇక ధర్మపురి మండలం నేరేళ్ల గ్రామానికి చెందిన కొలుముల ధనలక్ష్మి అనే మహిళ ఇంటి ముందు వాకిలి ఊడుస్తూ అకస్మాత్తుగా పడిపోవడంతో ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మృతి చెందింది. ఈ విషయం తెలిసిన బాధినేని రాజేందర్ వారి ఇంటికి వెళ్లి మృతురాలి భర్త జనార్ధన్, ఇద్దరు చిన్నారులు (కూతురు, కుమారుడు) మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకుని తక్షణ సహాయంగా ₹5,000 రూపాయలు అందజేశారు. అలాగే ఈ విషయాన్ని సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి పిల్లల విద్యాభ్యాసానికి కూడా సహాయం అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది జాజాల రమేష్, సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ శేర్ల రాజేశం, మామిడిపెల్లి రాజయ్య, శ్యామల మధుకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# స్త్రీమూర్తులందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలతో ప్రత్యేక కవిత -డా. పేట భాస్కర్

ఓ పంజరంలో చిలకల్లారా..!
రంగుచీరలు కట్టుకున్న రమణీమనుసుల్లారా..
నిప్పులు చిమ్ముకుంటూ సమాజన్ని శాసించండి.
ఇల్లు కడిగి, గడపలకు పసుపులు రాసి వాకిట్లో
ముగ్గులెడుతుంటే..ప్రేమ గట్టిపడి ప్రాతివ్రత్యం
డోకలేకుండా ఐదోతనానికి నాంది
పలికిందనుకుంటున్నారా..
భర్త ఎంగిలి తిళ్ళు తినడమే స్త్రీ ఔన్నతకు
నిదర్శనమనుకుంటున్నారా..డబ్బెట్టి ఆడపిల్ల..మెగుడ్ని
కొనుక్కొని..చెప్పుల జోడు దగ్గర్నుంచి తండ్రి
పచ్చినెత్తురు వరకు కర్చుబెట్టించి..వెట్టి సాకిరి చేస్తూన్న
ఓ ఆడపడుచుల్లారా..
మీరు చేసిన దానిలో ఎన్నోవంతు మగాళ్ళు చేస్తున్నారో
పశ్నించారా..లేటెస్ట్ ఫ్యాషన్ గా మగాళ్ళా జీన్స్
ప్యాంట్లు, టీషర్ట్స్ అనుకరిస్తున్న ఓ వెండి
కుంకుమభరణీల్లారా...
మగాళ్ళు మాత్రం ఆడాళ్ల వేషభాషలు, కట్టు బొట్టు
బానిస చిహ్నాలుగా చుస్తుంటే ఆలోచించారా..!
జీవితాంతం మగాడ్ని తాళికట్టినందుకు..వలపు సొగసు
సోయగాల్ని గుమ్మరిస్తు మాతృమూర్తులై..పిల్లల్ని పెంచి
పెద్ద చేసి..మళ్ళా వాళ్ల చేత నీతులు చేప్పించుకొనె
దుర్గతి పట్టిందా.. ఓ సౌందర్యమూర్తుల్లారా..
ఇకనైనా స్త్రీ వాదన్ని స్థాపించండి..! నిప్పులు



# అదిరిపోయే గుడ్‌న్యూస్.. 50 నుంచి 10 శాతానికి తగ్గిన టారిఫ్! వారికి పండగే..

తిరుప్పూర్, భారత నిట్వేర్ రాజధాని, అమెరికా విధించిన మారుతున్న సుంకాల సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంది. సుంకాలు పెరిగినా, తగ్గినప్పటికీ, ఎగుమతి దారులు కస్టమర్ సంబంధాలను కాపాడుకుంటూ వ్యాపారాన్ని కొనసాగించారు. తక్కువ లాభాలు, నష్టాలను భరించినా, డిస్కౌంట్లు ఇస్తూ మార్కెట్ ను నిలబెట్టుకున్నారు.తమిళనాడులోని తిరుప్పూర్ నగరం భారతదేశ నిట్వేర్ రాజధానిగా ప్రసిద్ధి చెందింది. గత కొన్ని నెలలుగా అమెరికా భారతీయ వస్త్రాలపై విధించిన సుంకాలు పదేపదే మారినా, తిరుప్పూర్ ఎగుమతిదారులు తమ అమెరికన్ కస్టమర్లను కొనసాగించడంలో విజయవంతమయ్యారు. విధాన మార్పులు, ధరల ఒత్తిడులు ఉన్నప్పటికీ వ్యాపార సంబంధాలను కాపాడుకునేందుకు ఎగుమతిదారులు ప్రత్యేక వ్యూహాలు అమలు చేశారు. గత సంవత్సరం ఆగస్టులో అమెరికా భారతీయ వస్త్రాలపై సుంకాలను 50 శాతం వరకు పెంచింది. అనంతరం ఫిబ్రవరి ప్రారంభంలో ఈ సుంకం 18 శాతానికి తగ్గింది, కొన్ని వారాల తరువాత మళ్లీ 10 శాతానికి తగ్గించారు. ఈ మార్పులు జరుగుతున్న సమయంలోనే తమిళనాడు నుంచి అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌కు వస్త్రాల రవాణా సముద్రంలో కొనసాగుతోంది. అమెరికాలో దిగుమతిదారులు వస్తువులు అక్కడికి చేరుకున్న తరువాతే సుంకం చెల్లించాల్సి ఉండటంతో, మధ్యలో జరిగిన ఈ తగ్గింపులు వారికి కొంత ఉపశమనం కలిగించాయి.ఇక తిరుప్పూర్ ఎగుమతిదారులకు మాత్రం ఇది సవాలుతో కూడిన పరిస్థితి. సుంకాల మార్పుల నేపథ్యంలో చాలా కంపెనీలు అమెరికన్ కొనుగోలుదారులతో ధరలను తిరిగి చర్చించాల్సి వచ్చింది. అయితే ముందుగా కుదిరిన ఒప్పందాల కారణంగా చాలా మంది ఎగుమతిదారులు అదనపు చెల్లింపులు కోరలేదు. ఎక్కువ షిప్‌మెంట్‌లు ఫ్రీదీ (ఫ్రీ ఆన్ బోర్డ్) విధానంలో పంపబడటం వల్ల, వస్తువులను ఓడలో ఎక్కించే వరకు మాత్రమే ఎగుమతిదారుల బాధ్యత ఉంటుంది. ఆ తర్వాతి ఖర్చులను



కొనుగోలుదారులే భరిస్తారు. తిరుప్పూర్‌లో తయారైన వస్త్రాలను మొదట రోడ్డు మార్గం ద్వారా టుటికోరిన్ పోర్ట్‌కు తరలిస్తారు. అక్కడి నుంచి చిన్న నౌకల ద్వారా కంటైనర్లను శ్రీలంక సమీపంలోని పెద్ద నౌకలకు చేరుస్తారు. ఆ తర్వాత అవి అమెరికాకు చేరడానికి దాదాపు రెండు నెలలు పడుతుంది. 2024ఉ25 ఆర్థిక సంవత్సరంలో తిరుప్పూర్ నుంచి అమెరికాకు సుమారు రూ. 16,000 కోట్ల విలువైన వస్త్రాలు ఎగుమతి అయ్యాయి.

సుంకాల పెంపు సమయంలో వ్యాపారాన్ని నిలబెట్టుకోవడానికి చాలా మంది ఎగుమతిదారులు తక్కువ లాభాలను అంగీకరించారు. కొందరు నష్టాలను కూడా భరించారు. తిరుప్పూర్ ఎగుమతిదారుల సంఘం ప్రకారం, ఈ కాలంలో సుంకాల ప్రభావం కారణంగా నగర ఎగుమతిదారులు సుమారు రూ. 1,000 కోట్ల వరకు నష్టాలను ఎదుర్కొన్నారు. వినియోగదారులకు డిస్కౌంట్లు ఇవ్వడం ద్వారా మార్కెట్‌ను నిలబెట్టుకోవడానికి ప్రయత్నించారు. ఇప్పుడు సుంకాలు తగ్గడంతో తిరుప్పూర్ కర్మాగారాల్లో పనులు మళ్లీ ఊపందుకున్నాయి. ఫాబ్రిక్ కటింగ్, కుట్టుపని, ప్యాకింగ్ వంటి కార్యకలాపాలు వేగంగా కొనసాగుతున్నాయి. అయినప్పటికీ భవిష్యత్తులో మళ్లీ విధాన మార్పులు వస్తాయేమో అన్న అనిశ్చితి ఎగుమతిదారులను ఆందోళనకు గురిచేస్తోంది. అయినా కూడా ప్రపంచంలోనే అతిపెద్ద వస్త్ర మార్కెట్ అయిన అమెరికాలో తమ స్థానం నిలబెట్టుకోవడానికి తిరుప్పూర్ వ్యాపారాలు నిరంతరం ప్రయత్నిస్తున్నాయి.

# డేంజర్ బెల్స్.. యుద్ధ కారణంగా ఇండియాలో వీటి ధరలు పెరిగే ఛాన్స్?

మధ్యప్రాచ్యంలోని ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధ ఉద్రిక్తతలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్నాయి. ముడి చమురు ధరలు భారీగా పెరిగి, బ్యారెల్‌కు 90 డాలర్ల కి చేరాయి. దీనివల్ల భారత్‌లో ఇంధన ధరలు, ద్రవ్యోల్బణం పెరిగి, సామాన్య భారతీయుల రోజువారీ ఖర్చులపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధ ఉద్రిక్తతలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్నాయి. ఈ ప్రభావం త్వరలోనే సాధారణ భారతీయుల రోజువారీ ఖర్చులపై కూడా కనిపించే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ముడి చమురు ధరలు పెరగడం వల్ల దేశంలో ఇంధన ధరలు, ద్రవ్యోల్బణం పెరిగే ప్రమాదం ఉంది. యుద్ధం ప్రారంభానికి ముందు బ్యారెల్‌కు సుమారు 62 డాలర్లు ఉన్న ముడి చమురు ధరలు కేవలం ఒక వారంలోనే భారీగా పెరిగాయి. అమెరికా ముడి చమురు ఔ× ధర 36 శాతం పెరిగి 90.90 డాలర్లకు చేరుకుంది. మరోవైపు అంతర్జాతీయ ప్రమాణంగా పరిగణించే బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర కూడా బ్యారెల్‌కు 92.69 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇది సుమారు 27 శాతం పెరుగుదలగా భావిస్తున్నారు. ఈ పెరుగుదల ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణం పెరగబోతుందనే సంకేతాలను ఇస్తోంది.ఈ పరిస్థితికి ప్రధాన కారణం హోర్ముజ్ జలసంధిపై ఏర్పడిన ఉద్రిక్తత. ప్రపంచ చమురులో దాదాపు 20 నుంచి 25 శాతం వరకు ఈ మార్గం ద్వారానే రవాణా అవుతుంది. ఇరాన్ ఈ ప్రాంతానికి సమీపంలో ఉండటం వల్ల యుద్ధ పరిస్థితుల్లో సరఫరా అంతరాయం కలిగే ప్రమాదం ఉంది. దీంతో నౌకా రవాణా సంస్థలు, కార్గో




కంపెనీలు అధిక బీమా ప్రీమియంలు చెల్లించాల్సి వస్తోంది. ఈ అదనపు ఖర్చులు చివరకు ముడి చమురు ధరలపై ప్రభావం చూపుతున్నాయి. భారతదేశానికి ఈ పరిస్థితి మరింత సవాలుగా మారవచ్చు.ఎందుకంటే దేశం తన ముడి చమురు అవసరాలలో సుమారు 30 నుంచి 50 శాతం వరకు మధ్యప్రాచ్య దేశాల నుంచే దిగుమతి చేసుకుంటుంది. భారత రిఫైనరీలలో ఎక్కువ భాగం కూడా అదే ప్రాంతం నుంచి వచ్చే చమురును ప్రాసెస్ చేయడానికి అనుకూలంగా రూపొందించబడ్డాయి. అందువల్ల అక్కడి ఉద్రిక్తతలు కొనసాగితే సరఫరా, ధరలపై ప్రభావం తప్పదని నిపుణులు అంటున్నారు. అయితే అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి భారతదేశం దగ్గర 25 నుంచి 30 రోజుల వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు ఉన్నాయి. ఇవి తాత్కాలిక సమస్యలను ఎదుర్కోవడానికి ఉపయోగపడతాయి. కానీ యుద్ధం ఎక్కువకాలం కొనసాగితే దేశంలో ఇంధన ధరలు, రవాణా ఖర్చులు, చివరకు రోజువారీ వస్తువుల ధరలు కూడా పెరిగే అవకాశం ఉందని ఆర్థిక విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

## కరీంనగర్ లో నూతన ఏబీవీపీ కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న పూర్వ ఎబిబిపి నాయకులు






:కరీంనగర్లో ఎబివిపి కార్యాలయ ప్రారంభవత్సవంలో పూర్వ నాయకులు పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈసందర్భంగా "ఇది కేవలం ఒక భవనం కాదు, సమిష్టి సంకల్పం మరియు విద్యార్థుల నేతృత్వంలోని దేశ నిర్మాణం పట్ల ూదీవూ నిబద్ధతకు చిహ్నం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో ముదిగంటి రవీందర్ రెడ్డి, ూజూ రాజు, కందుకూరి రవి బాబు, సిపెల్లి రవీందర్, బెజ్జంకి సంపూర్ణ చారి, బొనగిరి దేవయ్య, మ్యాన మహేష్ బాబు, బేజ్జంకి లక్ష్మన్, చింత గంగాధర్, బిఎంఎస్ సుదీర్, సుభాష్, తీట్ల అరుణ్, పూడిరి శోభన్ తదితర ఎబివిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## హైదరాబాద్‌లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న దావ వసంత సురేష్






తెలంగాణ భవన్ లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళ ప్రజాప్రతినిధులు మరియు మాజీ మంత్రులతో కలిసి పాల్గొని మహిళా సాధికారతపై అభిప్రాయాలు వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో, కుటుంబ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ సమాజానికి మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న సోదరీమణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముచ్చటగా మూడోసారి -20 వరల్డ్ ఛాంపియన్స్ ఇండియా కావడం గర్వకారణం



ఇండియా నేషనల్ క్రికెట్ టీమ్ ముచ్చటగా మూడోసారి ICC మెన్స్ ు20 వరల్డ్ కప్ టైటిల్‌ను కైవసం చేసుకోవడం అభినందనీయమని జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల సుజాత లక్ష్మణ్ అన్నారు.. ఫైనల్‌లో న్యూజిలాండ్ నేషనల్ క్రికెట్ టీమ్ పై ఘన విజయం సాధించి ఇండియా వరల్డ్ ఛాంపియన్స్‌గా నిలిచిందని మ్యాచ్‌లో భారత్ సమగ్ర ప్రదర్శన కనబరిచి ప్రత్యర్థి జట్టుపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించండం దేశ ప్రజలకు ఎనలేని ఆనందాన్ని పంచిందన్నారు. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో ఆటగాళ్లు సమిష్టిగా రాణించి న్యూజిలాండ్ జట్టును కట్టడి చేశారని దీంతో భారత్ ఘన విజయాన్ని నమోదు చేసి వరల్డ్ కప్ ట్రోఫీని సొంతం చేసుకుంటున్నారు.ఈ విజయంతో దేశవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకుంటున్నారని అన్నారు. భారత జట్టు ప్రదర్శన దేశానికి గర్వకారణమని చాంపియన్ గా నిలిచిన భారత జట్టుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.




# సాఫ్ట్‌వేర్ లోపాలతో రెస్టారెంట్ల బిల్లింగ్ స్కామ్

కిల్ 'బిల్' పాండేలకు అడ్డాగా మారాయి కొన్ని రెస్టారెంట్లు, హోటల్స్. వీళ్లు చేస్తున్న మాయాజాలంతో ఏటా వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం నష్టపోతోంది. బిల్లింగ్ సాఫ్ట్‌వేర్‌లోని లోపాలతో కొంతమంది నిర్వాహకులు ప్రభుత్వం కళ్లకు గంతలు కడుతున్నారు. అసలేంటి ఈ బిల్లింగ్ స్కామ్..? ఇది ఎలా జరుగుతుంది?

కిల్ 'బిల్' పాండేలకు అడ్డాగా మారాయి కొన్ని రెస్టారెంట్లు, హోటల్స్. వీళ్లు చేస్తున్న మాయాజాలంతో ఏటా వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం నష్టపోతోంది. బిల్లింగ్ సాఫ్ట్‌వేర్‌లోని లోపాలతో కొంతమంది నిర్వాహకులు ప్రభుత్వం కళ్లకు గంతలు కడుతున్నారు. అసలేంటి ఈ బిల్లింగ్ స్కామ్..? ఇది ఎలా జరుగుతుంది?ఆంధ్రప్రదేశ్‌లోని పలు రెస్టారెంట్లలో సోదాలు నిర్వహించింది ఆదాయ పన్ను శాఖ. విశాఖలోని సెలబ్రేషన్స్ రెస్టారెంట్‌తో పాటు 4 చోట్ల ఏకకాలంలో ఐటీ అధికారులు తనిఖీలు చేశారు. రికార్డులను డిజిటల్‌గా తొలగించినట్టు ఆధారాలు లభించడంతో.. ఆన్‌లైన్ పేమెంట్లు, డిజిటల్ డేటాపై అధికారులు ఫోకస్ పెట్టారు. దీంతో కంప్యూటర్ డేటాను పరిశీలించారు. అలాగే నెల్లూరు వెంగమాంబ రెస్టారెంట్‌తో పాటు రాజమండ్రి బార్కాస్ అరేబియన్ మండిలోనూ ఐటీ సోదాలు నిర్వహించింది. దేశవ్యాప్తంగా నిర్వహించిన దాడుల్లో కోట్ల రూపాయల విలువైన డిజిటల్ రికార్డులు తొలగించినట్లు ఆధారాలు లభించడంతో ఈ తనిఖీలు జరిగాయి.

కస్టమర్ల నుండి వసూలు చేసిన జీఎస్టీని ప్రభుత్వానికి కట్టకుండా ఓ ప్లాన్ ప్రకారం ఎగ్గొడుతున్నాయి..కొన్ని రెస్టారెంట్లు, హోటల్స్. వీళ్లు చేస్తున్న మాయాజాలంతో ఏటా వేలకోట్ల రూపాయలు నష్టపోతోంది ప్రభుత్వం. గత ఈ ఐదేళ్ల కాలంలో అక్షరాల 70వేల కోట్ల రూపాయల టర్నోవర్‌ను రెస్టారెంట్లు దాచిపెట్టినట్టు ఇటీవల గుర్తించారు అధికారులు. హైదరాబాద్‌లోని ఓబిర్యానీ ఓహోటల్‌కు సంబంధించిన బ్రాంచ్‌లలో తనిఖీ చేయగా ఈ వాస్తవాలు బయటపడ్డాయి. టిఫిన్ సెంటర్ల నుంచి పబ్‌ల వరకూ, రెస్టారెంట్ల నుంచి హోటల్స్ వరకూ అవకాశమున్న ప్రతిచోటా జీఎస్టీతో పాటు ఐటీ ఎగ్గొట్టినట్లు తేల్చారు అధికారులు.మొత్తం నాలుగు లేయర్లలో బిల్లింగ్ స్కామ్ జరుగుతున్నట్లు ఐటీ అధికారుల రైడ్‌లో తేలింది.మనం కట్టిన బిల్ బయటికి జెన్యూన్‌గానే కనిపించినా, సాఫ్ట్‌వేర్ మాయాజాలంతో మనం కట్టిన బిల్లులు మొత్తం గాయబ్ అయిపోతున్నాయి. రెస్టారెంట్లు, హోటల్స్ ఉపయోగించే బిల్లింగ్ సాఫ్ట్‌వేర్‌లోనే ఈగోల్‌మాల్ జరుగుతోంది. మనం కట్టిన బిల్ ట్రాన్సాక్షన్ పూర్తయ్యాక..బ్యాక్‌ఎండ్ యాక్సెస్ ద్వారా బిల్లింగ్ డేటా మొత్తం చేంజ్ అయ్యేలా చేస్తున్నారు. మరికొన్ని సందర్భాల్లో మొత్తం30 రోజుల డేటాను ఒకేసారి తొలగించేలా బల్క్ డిలీషన్ కూడా జరుగుతుంది. దీంతో జీఎస్టీతో పాటు టర్నోవర్ కూడా మాయమైపోతోంది. ఐటీ అధికారులు గుజరాత్‌లో ఉన్న మెయిన్ సర్వర్‌కు వెళ్లి అక్కడ బ్యాక్ ఎండ్ డేటాను పరిశీలించగా టోటల్ స్కామ్ బయటపడింది.రాష్ట్రాల వారీగా డిలీషన్ వివరాలు చూస్తే కర్నాటక టాప్‌ప్లేస్‌లో ఉండగా సెకండ్ ప్లేస్‌లో తెలంగాణ,థర్డ్ ప్లేస్‌లో తమిళనాడు ఉన్నట్టు గుర్తించారు. ఆ తర్వాతి స్థానాల్లో మహారాష్ట్ర, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ ఉన్నట్లు ఐటీ లెక్కల్లో తేలింది. జీఎస్టీ బిల్ మాయాజాలంపై దేశవ్యాప్తంగా ఐటీ అలర్ట్ అయింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డెరెక్ట్ టాక్సెస్ దేశవ్యాప్తంగా దర్యాప్తు చేపట్టాలని ఆదేశించింది. ఇందులో భాగంగానే ఏపీలోని విశాఖ, రాజమండ్రి, నెల్లూరులో ముమ్మర తనిఖీలు జరిగాయి. మరి ఈ స్కామ్‌లో ముందు ముందు ఎలాంటి సంచనాలు వెలుగుచూస్తాయో చూడాలి..హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో మొదలైన చిన్న తనిఖీలు.. దేశవ్యాప్తంగా ఏకంగా రూ.70 వేల కోట్ల బిర్యానీ కుంభకోణాన్ని బయటపెట్టాయి. బిల్లులను తక్కువగా చేసి చూపించి.. ప్రభుత్వానికి కట్టే పన్నులను



ఎగ్గొట్టినట్లు ఐటీ అధికారులు గుర్తించారు. అయితే ఏఐ టూల్స్ ఉపయోగించి.. ఈ భారీ స్కామ్‌ను వెలుగులోకి తీసుకువచ్చారు. ఏకంగా 1.77 లక్షల రెస్టారెంట్ల నుంచి 60 టీబీల బిల్లింగ్ డేటాను విశ్లేషించి.. ఈ కుంభకోణాన్ని ప్రపంచానికి తెలియజేశారు. బిల్లింగ్ సాఫ్ట్‌వేర్‌లో అవకతవకలను గుర్తించి.. తనిఖీలు చేయగా ఈ అసలు మోసం వెలుగులోకి వచ్చింది. రూ.70 వేల కోట్ల 'హైదరాబాద్ బిర్యానీ కుంభకోణం'.. ఏఐ టూల్స్‌తో పట్టేసిన ఐటీ అధికారులుహైదరాబాదీ బిర్యానీ కేంద్రంగా రూ. 70 వేల కోట్ల భారీ పన్ను ఎగవేత ను ఐటీ శాఖ తాజాగా గుర్తించడం.. దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), బిగ్ డేటా సాయంతో రెస్టారెంట్ల బిల్లింగ్ డేటాను విశ్లేషించిన ఐటీ శాఖ.. 1.77 లక్షల రెస్టారెంట్లు సాఫ్ట్‌వేర్ ద్వారా బిర్యానీ అమ్మకాలను మాయం చేసినట్లు తేలింది. బిల్లులను పూర్తిగా డిలీట్ చేయడం, తగ్గించడం వంటి పద్ధతులతో 2019 నుంచి ఈ మోసం జరిగినట్లు తాజా విచారణలో వెల్లడైంది. కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో ఈ పన్ను ఎగవేత అధికంగా ఉన్నట్లు తేల్చారు. దాదాపు 27 శాతం అమ్మకాలను లెక్కల నుంచి తొలగించారని అధికారులు నిర్ధారించారు. అయితే ఇది ఇప్పటివరకు దొరికిందేనని.. విచారణ జరిపితే మరింత ఎక్కువ స్కామ్ బయటపడుతుందని తెలిపారు.

హైదరాబాద్‌లోని ఓ బిర్యానీ హోటల్‌లో మొదలైన చిన్న తనిఖీ, దేశవ్యాప్తంగా దాదాపు 70 వేల కోట్ల భారీ పన్ను ఎగవేతను బయటపెట్టింది. చాలా హోటళ్లు భారీగా లాభాలు సంపాదిస్తున్నా, ప్రభుత్వానికి మాత్రం తక్కువ ఆదాయం వస్తున్నట్లు చూపిస్తున్నాయి. ఇలా పన్నులు కట్టకుండా తప్పించుకుంటున్నారని పోలీసులు గుర్తించారు. సమాచారం ప్రకారం, గత కొన్నేళ్లుగా ఇలా దాదాపు 70వేల కోట్ల దాకా పన్ను ఎగవేత జరిగినట్లు తెలుస్తోంది.

హోటళ్లలో కస్టమర్లు తిన్న ఫుడ్‌కు సిస్టమ్ జనరేటెడ్ బిల్ తయారు చేసేందుకు ఉపయోగించే ఒక సాఫ్ట్‌వేర్ ద్వారా ఐటీ అధికారులు ఈ మోసాన్ని మొదట వెలుగులోకి తీసుకువచ్చారు. హైదరాబాద్‌లో దొరికిన తీగను లాగితే.. దేశవ్యాప్తంగా డొంక కదలింది. దేశంలోని పలు రాష్ట్రాల్లో లక్షలాది హోటళ్లు ఒకే రకమైన సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.

సుమారు 1.77 లక్షల హోటళ్ల రికార్డులు.. 60 టెరాబైట్ల సమాచారాన్ని ఏఐ, జనరేటివ్ ఏఐ, బిగ్ డేటా అనలిటిక్స్ టూల్స్‌ను ఉపయోగించి ఈ కుంభకోణాన్ని బయటికి తీశారు. రెస్టారెంట్లలో అవకతవకలు జరగకుండా ఉండేందుకు నగదు, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు, యూపీఐ ద్వారా వచ్చే ప్రతి పైసాను సాఫ్ట్‌వేర్‌లో స్టోర్ చేస్తారు. అయితే ప్రభుత్వానికి చెల్లించే ట్యాక్సులను తప్పించుకునేందుకు కొన్ని రెస్టారెంట్లు రకరకాల పద్ధతులను పాటించినట్లు గుర్తించారు. ప్రధానంగా బిల్లులను ఎంపిక చేసి డిలీట్ చేయడం, కొన్ని రోజుల పాటు బిల్లింగ్ డేటాను సాఫ్ట్‌వేర్ నుంచి పూర్తిగా తొలగించినట్లు అధికారుల విచారణలో తేలింది. ఉదాహరణకు.. ఒకచోట రూ.2,784 బిల్లును కేవలం రూ.27కి తగ్గించినట్లు గుర్తించారు.

ఏఐ డేటా విశ్లేషణలో దేశవ్యాప్తంగా రూ.13,317 కోట్ల విలువైన బిల్లులను డిలీట్ చేసినట్లు తేలింది. కేవలం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోనే రూ.5,141 కోట్ల అమ్మకాలను మాయం చేసినట్లు తెలిపారు. 40 రెస్టారెంట్లలో నిర్వహించిన తనిఖీల్లో సుమారు రూ. 400 కోట్ల పన్ను ఎగవేసినట్లు బయటపడింది. ట్యాక్స్ ఎగవేత అధికంగా ఉన్న తొలి 5 రాష్ట్రాల్లో తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర, గుజరాత్ ఉన్నాయి. కర్ణాటక రూ.2 వేల కోట్ల బిల్లుల తొలగింపుతో మొదటి స్థానంలో ఉండగా.. తెలంగాణ రూ.1,500 కోట్లు.. తమిళనాడు రూ.1,200 కోట్లతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. మొత్తం అమ్మకాల్లో సగటున 27 శాతం ఆదాయాన్ని రెస్టారెంట్లు తక్కువగా చూపించినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.రెస్టారెంట్లు బిల్లులు చేయడానికి ఉపయోగించే ఒక పెద్ద కంప్యూటర్ వ్యవస్థను అధ్యయనం చేయడం ద్వారా ఈ ఆవిష్కరణ జరిగింది. దేశవ్యాప్తంగా లక్షకు పైగా రెస్టారెంట్లు ఈ బిల్లింగ్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగిస్తున్నాయి. కంప్యూటర్ సాధనాలు మరియు కృత్రిమ మేధస్సును ఉపయోగించి, అధికారులు దాదాపు 1.77 లక్షల రెస్టారెంట్ల నుండి బిల్లింగ్ రికార్డులను తనిఖీ చేసి, దాదాపు 60 టెరాబైట్ల డేటాను పరిశీలించారు. కస్టమర్లు చెల్లించిన తర్వాత, అనేక బిల్లులు వ్యవస్థ లోపల నిశ్శబ్దంగా తొలగించబడ్డాయని లేదా మార్చబడ్డాయని వారు కనుగొన్నారని నివేదిక పేర్కొంది.

భారతదేశం అంతటా, ఈ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించే రెస్టారెంట్లు ₹ 13,000 కోట్లకు పైగా విలువైన బిల్లులను తొలగించాయి . ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో మాత్రమే, దాచిన అమ్మకాలు ₹ 5,100 కోట్లకు పైగా జరిగాయి. రెండుసార్లు తనిఖీ చేయడానికి, అధికారులు 40 రెస్టారెంట్‌లను స్వయంగా సందర్శించి, నిజమైన అమ్మకాలను కంప్యూటర్ రికార్డులతో పోల్చారు. ఈ చిన్న తనిఖీ కూడా దాదాపు ₹ 400 కోట్ల అమ్మకాలను మిస్ అయ్యాయని నివేదిక పేర్కొంది.

₹ 209 కోట్ల అంతర్రాష్ట్ర ఆన్‌లైన్ పెట్టుబడి కుంభకోణాన్ని జమ్మూ & కాశ్మీర్ పోలీసులు ఛేదించారు ; 8 మంది అరెస్టు కొన్ని రాష్ట్రాలు ఇతరులకన్నా ఎక్కువగా నిలిచాయి. కర్ణాటకలో అత్యధిక ఎగవేత కనుగొనబడింది, తరువాత తెలంగాణ మరియు తమిళనాడు ఉన్నాయి. ఆశ్చర్యకరంగా, కొన్ని రెస్టారెంట్లు బిల్లులను తొలగించడానికి కూడా ప్రయత్నించలేదు, వారు వాస్తవానికి సంపాదించిన దానికంటే తక్కువ డబ్బు సంపాదించామని పన్ను శాఖకు చెప్పారు.

రెస్టారెంట్లు సాధారణంగా అన్ని చెల్లింపులు, నగదు, కార్డులు మరియు ఖ్రూ×లను బిల్లింగ్ సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేస్తాయి, తద్వారా సిబ్బంది డబ్బును దొంగిలించలేరు. కానీ యజమానులు స్వయంగా వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారని పరిశోధకులు కనుగొన్నారు.ఒక సాధారణ ఉపాయం ఏమిటంటే, నగదును ట్రాక్ చేయడం కష్టం కాబట్టి, నగదు బిల్లులను మాత్రమే తొలగించడం. మరొక ఉపాయం ఏమిటంటే, కొన్ని రోజులు లేదా ఒక నెల మొత్తం బిల్లులన్నింటినీ తుడిచిపెట్టి, ఆపై చాలా తక్కువ ఆదాయాన్ని చూపిస్తూ పన్ను రిటర్న్‌లను దాఖలు చేయడం అని నివేదిక పేర్కొంది.

ఈ డేటా ఆరు సంవత్సరాలలో దాదాపు ₹ 2.43 లక్షల కోట్ల రెస్టారెంట్ అమ్మకాలను కవర్ చేసింది. ప్రతిదీ విశ్లేషించడానికి, అధికారులు డిజిటల్ ల్యాబ్‌ల నుండి ూ× సాధనాలను ఉపయోగించి పనిచేశారు, ఇవి రెస్టారెంట్ రికార్డులను +ూ నంబర్లు మరియు పబ్లిక్ లిస్టింగ్‌ల వంటి ఆన్‌లైన్ సమాచారంతో సరిపోల్చాయి.మొదట హైదరాబాద్, విశాఖపట్నం మరియు సమీప పట్టణాలలో దర్యాప్తు ప్రారంభమైంది. ఈ కుంభకోణం ఎంత పెద్దదో అధికారులు గ్రహించిన తర్వాత, దర్యాప్తును దేశవ్యాప్తంగా విస్తరించారు

# ఇందిరా గాంధీ నుంచి కల్పనా చావ్లా వరకు.. దేశ చరిత్రను తిరగరాసిన శక్తివంతమైన వీర నారీమణులు




మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం యేటా జరుపుకుంటున్న సంగతి తెలిసిందే. 2026 సంవత్సరానికి వియన్నాలోని ౹ూజజుకి ఖఖ ప్రతినిధి బృందం అధిపతి హాలండ్ అంబాసిడర్‌గా ఉన్నారు. '+అజవ ఎశీ +ఖఱఅ'. 'లింగ సమానత్వంపై అర్ధవంతమైన పురోగతికి ప్రభుత్వాలు, సంస్థలు, వ్యక్తుల సహకారం అవసరం' అనే థీమ్‌తో జరుపుకుంటున్నారు. మహిళల భద్రత, హక్కులు, నాయకత్వంపై పెట్టుబడి పెడితే అది మొత్తం సమాజాలను బలోపేతం చేస్తుంది. 'లింగ సమానత్వం అనేది రాయితీ కాదు, అదొక సమిష్టి ప్రయోజనం' అని ఆయన అన్నారు..

ఔఇందిరా గాంధీ నుంచి కల్పనా చావ్లా వరకు దేశంలో ఇప్పటి వరకు ఎందరో శక్తి వంతమైన భారతీయ మహిళా మణులు ఒంటరిగా దేశ రాజకీయాలు, క్రీడలు, అంతరిక్షం, పర్వతారోహణ, న్యాయవ్యవస్థ వంటి పలు రంగాల్లో అడ్డంకులను బద్దలుకొట్టి ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలిచారు. మహిళా హక్కుల ఉద్యమంతో పాటు సమానత్వం, విముక్తి కోసం మహిళలు చేసిన పోరాటాన్ని స్మరించుకునేందుకు యేటా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం (×ఔణ) జరుపుకుంటున్నాం. లింగ సమానత్వం, పునరుత్పత్తి హక్కులు, మహిళలపై హింస, దుర్వినియోగం వంటి అంశాలపై దృష్టి నిలిపేందుకు ఈ రోజు ఒక వేదికగా నిలుస్తుంది..

**ఇందిరా గాంధీ –భారతదేశపు మొదటి మహిళా ప్రధానమంత్రి (1966)**

భారత తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ కుమార్తె ఇందిరా గాంధీ తన సొంత విజయాల ద్వారా దేశ చరిత్రలో తనదైన ప్రత్యేక ముద్ర వేశారు. ఆమె భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి. ఆమె 1966 నుంచి 1977 వరకు, మళ్ళీ 1980 నుంచి 1984లో ఆమె హత్యకు గురయ్యే వరకు ప్రధాని పదవిలో పనిచేశారు. ఇందిరా గాంధీ భారత ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో బ్యాంకులను జాతీయం చేయడం, 1971 యుద్ధంలో దేశాన్ని ఒడిదుడుకులకు గురికాకుండ నడిపించడం వంటి పలు ప్రధాన నిర్ణయాలు తీసుకున్నారు.

కరణం మల్లీశ్వరి – ఒలింపిక్ పతకం గెలుచుకున్న తొలి భారతీయ మహిళ

1975 లో జన్మించిన కరణం మల్లేశ్వరి ఒలింపిక్స్‌లో పతకం గెలుచుకున్న తొలి భారతీయ మహిళగా చరిత్ర సృష్టించారు. ఆమె 2000 సిడ్నీ (ఆస్ట్రేలియా) లో జరిగిన ఒలింపిక్స్‌లో ఈ అద్భుతమైన విజయాన్ని సాధించారు. అక్కడ ఆమె స్నాచ్ 110 కిలోలు, 'క్లీన్ అండ్ జెర్క్' విభాగాలలో 130 కిలోలు మొత్తం 240 కిలోల బరువును ఎత్తి కాంస్య పతకాన్ని అందుకున్నారు. ఇంటర్ పరీక్షల్లో ఒక్కరోజే 16 మంది విద్యార్థులు మాల్‌ప్రాక్టీస్

కల్పనా చావ్లా ఉ అంతరిక్షంలోకి వెళ్ళిన మొదటి భారత సంతతి మహిళ (1997)

హర్యానాలోని కర్నాల్‌లో జన్మించిన కల్పనా చావ్లా 1988లో అమెస్ పరిశోధనా కేంద్రం నాసాలో చేరారు. 1997లో తన మొదటి అంతరిక్ష యాత్రకు ఎంపికయ్యారు. అప్పటిక ఆమె అనేక ప్రాజెక్టులలో పనిచేశారు. కొలంబియా స్పేస్ షటిల్ ౹ూ–87 విమానంలో ప్రయాణించేందుకు ఎంపిక చేసిన ఆరుగురు వ్యోమగామి బృందంలో ఆమె ఒకరు. ౹ూ–87 ప్రయోగంతో కల్పనా చావ్లా అంతరిక్షంలోకి వెళ్ళిన మొదటి భారతీయ సంతతికి చెందిన మహిళగా గుర్తింపు పొందారు. ఈ మిషన్ విజయవంతమైన తర్వాత ౹ూ–107 సిబ్బందితో ఆమె రెండవ సారి అంతరిక్షయానానికి ఎంపికయ్యారు. కానీ క్రాఫ్ట్‌లో సాంకేతిక సమస్యల కారణంగా భూమికి తిరిగి వచ్చే క్రమంలో కల్పనా చావ్లా మృతి చెందారు.

బచేంద్రి పాల్ ఉ–ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన మొదటి భారతీయ మహిళ (1984)

బచేంద్రి పాల్ చిన్న వయసులోనే 1984లో ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన తొలి భారతీయ మహిళగా చరిత్ర సృష్టించారు. మే 1984లో ఆరోహణను ప్రారంభించి.. మే 23 మధ్యాహ్నం 1:07 గంటలకు ఎవరెస్ట్ శిఖరాన్ని చేరుకుని బచేంద్రి పాల్ చరిత్ర సృష్టించారు. ఈ కలను సాధించేందుకు ఎంతో మంది యువతులకు ఆమె ప్రేరణగా నిలిచారు.

జస్టిస్ ఎం. ఫాతిమా బీవీ ఉ భారత సుప్రీంకోర్టు మొదటి మహిళా న్యాయమూర్తి (1989)

1927లో జన్మించిన జస్టిస్ ఎం. ఫాతిమా బీవీ ఖాతాలో ఎన్నో రికార్డులు ఉన్నాయి. వాటిలో అతి పెద్దది 1989లో భారత సుప్రీంకోర్టుకు మొదటి మహిళ న్యాయమూర్తిగా ఎంపికవడం. దేశంలోని ఉన్నత న్యాయవ్యవస్థలకు నియమితులైన మొదటి ముస్లిం మహిళ కూడా ఈమె కావడం విశేషం. ఆమె సాధించిన విజయాలకు 2023లో కేరళ ప్రభుత్వం రెండవ అత్యున్నత గౌరవం అయిన కేరళ ప్రభ అవార్డుతో ఆమెను సత్కరించారు.

భారత్‌కు స్వాతంత్ర్యం లభించి 75 ఏళ్లవుతోంది. ప్రతి మగాడి విజయం వెనుక మహిళ పాత్ర ఉంటుందంటారు. మరి అలాంటిది దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించడానికి ఎంత మంది వీర మహిళల పాత్ర ఉండాలి. కొన్ని వేల మంది పోరాడారు. వారిలో కొంత మంది చరిత్రలో నిలిచిపోయారు. అలాంట పది మంది గురించి మనం ఇప్పుడు తెలుసుకుందాం.

1. ఝాన్సీ రాణి లక్ష్మీ బాయి

ఝాన్సీ రాణి అంటే వీరత్వానికి మరో పేరుగా మనం చెప్పుకుంటాం. ఝాన్సీ రాణి అంటేనే గుండెలు ఉప్పొంగేంత ధైర్యం మనకు వస్తుంది. అంటే..మరి ఏ స్థాయి ఆ వీర నారి బ్రిటిషన్ వారిపై పోరాడి ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీర మహిళల్లో ఆమె ఒకరు. భయం అనే పదానికి చోటే లేకుండా ఒంటరిగా బ్రిటిష్ సైన్యంతో పోరాడింది. లక్ష్మి బాయికి చిన్న వయస్సులోనే ఝాన్సీ రాజు రాజా గంగాధరరావుతో వివాహం జరిగింది. వారిద్దరూ ఒక కుమారుడిని దత్తత తీసుకున్నారు, కానీ గంగాధర్ రావు మరణం తరువాత.. ఝాన్సీకి కుమారుడ్ని రాజుని చేయడానికి అప్పటి బ్రిటిష్ పాలకులు అంగీకరించలేదు. ఇదే సందు అనుకుని ఝాన్సీని స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేశారు. కానీ లక్ష్మి బా యి సైన్యాన్ని తీసుకొని బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసింది.– ఆమె తన కొడుకును వెనుక కట్టుకుని బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడింది. బ్రిటీషర్లు తమ వంతు ప్రయత్నం చేసినా చివరికి ఝాన్సీ రాణిని పట్టుకోలేకపోయారు. అయితే బ్రిటిష్ బలం ముందు నిలవలేకపోయారు. వారికి చిక్కడం కన్నా ప్రాణాలర్పించడం మంచిదని ఆత్మహత్య చేసుకున్నారు. అయితే ఝాన్సీ రాణి లక్ష్మి బాయి చూపించిన సాహసం.. అనంతరం స్వాతంత్ర్య పోరాటంలో ఎంతో ఝాన్సీరాణిలు రావడానికి స్ఫూర్తి అయింది.

2. సరోజినీ నాయుడు

సరోజినీ నాయుడుని నైటింగేల్ ఆఫ్ ఇండియా అని పిలుస్తారు. బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన అత్యంత ప్రభావవంతమైన మహిళల్లో ఒకరు. సరోజినీ నాయుడు స్వతంత్ర కవయిత్రి . శాసనోల్లంఘన ఉద్యమం , క్విట్ ఇండియా ఉద్యమంలో ఆమె చాలా ముఖ్యమైన పాత్ర పోషించింది, దాని కోసం ఆమె జైలు శిక్ష కూడా అనుభవించింది. ఆమె అనేక నగరాలకు వెళ్లి మహిళా సాధికారత, సామాజిక సంక్షేమం మరియు స్వేచ్ఛ యొక్క ప్రాముఖ్యత గురించి ప్రసంగించి చైతన్య పరిచేలవారు. సరోజినీ నాయుడు భారత రాష్ట్రానికి గవర్నర్‌గా పనిచేసిన మొదటి మహిళ కూడా. భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా వ్యవహరించిన రెండో మహిళ కూడా. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాతనే ఆమె కన్నుమూశారు. ఆమ చేసిన పోరాటం ప్రతీ రాష్ట్రంలో స్కూళ్లలో పాఠాలుగాఉంది.

3. బేగం హజ్రత్ మహల్

బేగం హజ్రత్మహల్‌కు కూడా మహిళాస్వాతంత్ర్య సమరయోధుల్లో ప్రముఖులు. ఝాన్సీ లక్ష్మిబాయికి ఉండేంత ధైర్యసాహసాలు ఈమెకు ఉన్నాయి. 1857లో, తిరుగుబాటు ప్రారంభమైనప్పుడు, బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడటానికి ముందుకు వచ్చారు. గ్రామీణ ప్రజలను స్వాతంత్ర్య ఉద్యమంవైపు మళ్లించిన వ్యక్తులను ఈమె ఒకరు. ఆమె తన కుమారుడిని ఔద్ రాజుగా ప్రకటించి లక్నోను అధీనంలోకి తీసుకుంది. అంత పెద్దబ్రిటిషన్ పాలకులను సైతం ఎదిరించి స్వాధీనం చేసుకోవడంతో ఆమె పేరు మార్మోగిపోయింది. అయితే తమను ఎదిరిస్తారా అని బ్రిటిష్ పాలకులు అదనపు సైన్యంతో వచ్చి దాడి చేయడంతో.. లక్నో పరిపాలనపై పట్టు కోల్పోయారు.

4. కిత్తూరు రాణి చెన్నమ్మ

మహిళా స్వాతంత్ర్య సమరయోధుల్లో చాలా మంది పేర్లకు ప్రాచుర్యం లభించలేదు. అలాంటి వారిలో ఒకరు కిత్తూరు రాణి చెన్నమ. భారతదేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన కొద్దిమంది తొలి భారతీయ మహిళా పాలకులలో ఆమె ఒకరు. తన భర్త, కుమారుడు మరణించిన తర్వాత రాజ్య బాధ్యతను స్వీకరించవలసి వచ్చింది. అయితే బ్రిటిష్ పాలకులు ఆమె రాజ్యంపై ఎప్పుడూ కన్నేస్తూ ఉండేరు. ఆమె బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడి తన రాజ్యాన్ని కాపాడుకోవడానికి ప్రయత్నించింది. ఆమె సైన్యానికి నాయకత్వం వహించి యుద్ధరంగంలో ధైర్యంగా పోరాడింది. అయితే కిత్తూరు రాణి చెన్నమ్మ యుద్ధభూమిలో మరణించింది. ఆమె ధైర్యసాహసాల వెలుగు ఇప్పటికీ దేశంలో ప్రసిద్ధి చెందింది . కిత్తూరు రాణి చెన్నమ్మ గురించి కర్ణాటకలో అనేక పాఠ్యాంశాల్లో విద్యాభ్యాసాలు ఉన్నాయి.

5. అరుణా అసఫ్ అలీ

అరుణా అసఫ్ అలీ ఉప్పు సత్యాగ్రహంలో ఆమె ప్రధాన పాత్ర పోషించారు. బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన ఉప్పు సత్యాగ్రహంలో ఆమె పాల్గొనడం వల్ల జైలు శిక్ష కూడా అనుభవించారు.ఆమె జైలు నుండి విడుదలైన తర్వతా క్విట్ ఇండియా ఉద్యమానికి నాయకత్వం వహించారు. ఇది భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో మహిళలు ఎంత నిర్భయంగా ఉన్నారో అరుణా అసఫ్ అలీని సూచికాగ చూపిస్తారు.

# సైబర్ నేరాల్లో డబ్బులు కోల్పోయారా..? 5 రోజుల్లో ఇలా చేస్తే మీ అకౌంట్లోకి రూ.25 వేలు.. అందరూ పొందొచ్చు..




మీరు సైబర్ నేరంలో డబ్బులు కోల్పోయారా.. మీ బ్యాంక్ అకౌంట్లని నగదు మాయమైందా.. అయితే మీరు ఆర్బీఐ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం పొందవచ్చు. అవును.. ఇలాంటి బాధితులు రూ.25 వేల వరకు పరిహారం పొందవచ్చు. ఈ ఏడాది జులై 1 నుంచి అమల్లోకి వచ్చే ఛాన్స్ ఉంది.

=దీ×: సైబర్ నేరాల్లో డబ్బులు కోల్పోయారా..? 5 రోజుల్లో ఇలా చేస్తే మీ అకౌంట్లోకి రూ.25 వేలు.. అందరూ పొందొచ్చు..

దేశంలో సైబర్ మోసాలు పెరిగిపోతున్నాయి. చదువుకున్న విద్యావంతులు కూడా వీటి ఊబిలో చిక్కుకుంటున్నారు. సైబర్ మోసాల కేసులు రోజురోజుకి పెరిగిపోతూనే ఉన్నాయి. ఈ క్రమంలో వీటి కట్టడితో పాటు ఇలాంటి మోసాల బారిన పడి ఆర్థికంగా నష్టపోయినవారికి సాయం అందించాలని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్ణయించింది. తక్కువ మొత్తంలో డబ్బులు పోగొట్టుకున్న సామాన్యులకు ఉపశమనం కలిగించేందుకు ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో సైబర్ మోసాల బారిన పడి డబ్బులు కోల్పోతే మీరు రూ.25 వేల వరకు పరిహారం పొందవచ్చు . ఇందుకోసం పలు నిబంధనలను రూపొందించింది. ఈ పరిహారం పొందాలంటే ఏం చేయాలనే విషయాలను కూడా తెలిపింది. ఆ వివరాలేంటో ఇప్పుడు చూద్దాం.

అర్హతలు ఇవే..

సైబర్ నేరగాళ్ల బారిన పడి డబ్బులు కోల్పోయిన బాధితులను ఆదుకునేందుకు ఆర్బీఐ కొత్త రూల్స్ తీసుకురానుంది. ఇందుకోసం డ్రాఫ్ట్‌ను సిద్ధంగా చేయగా.. ఆమోదం తర్వాత ఇది అమల్లోకి రానుంది. ఈ నిబంధనల ప్రకారం ఆన్ లైన్ మోసాలకు గురయ్యే కస్టమర్లకు నేరుగా ఉపశమనం కలగనుంది. దీని ప్రకారం ఎవరైనా ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ లావాదేవీల్లో మోసానికి గురై అకౌంట్ల నుంచి డబ్బులు కట్ అయితే ఆర్థిక సాయం అందిస్తారు. రూ.50 వేల వరకు డబ్బులు కోల్పోయినవారు పరిహారం అందుకోవడానికి అర్హులు. కస్టమర్ మొత్తం నష్టంలో 85 శాతం లేదా గరిష్టంగా రూ.25 వేల వరకు పొందవచ్చు. ఒక వ్యక్తికి జీవితకాలంలో ఒకసారి మాత్రమే ఈ పరిహారం పొందేందుకు అర్హులు. పదే పదే మోసానికి గురైతే లబ్ది పొందలేరు.

5 రోజుల్లో ఇలా చేస్తే..

ఇక పరిహారం ఎలా పొందాలనే దానిపై ఆర్బీఐ కొత్త నియమ, నిబంధనలను రూపొందించింది. మోసపోయామని గ్రహించాక వెంటనే బ్యాంకులకు ఫిర్యాదు చేయాలి. మోసం జరిగిన ఐదు రోజుల్లోపు ఫిర్యాదు చేస్తేనే పరిహారం వస్తుంది. ఇక సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లేదా నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌లో ఫిర్యాదు దాఖలు చేయాలి. ఇక ఫిర్యాదును పరిశీలించాక పరిహారం అందుతుంది. ఫిర్యాదు అందిన తర్వాత కేవలం 5 రోజుల్లోనే బ్యాంకులు కస్టమర్లకు పరిహారాన్ని అందించాల్సి ఉంటుంది. ఆర్బీఐ, బ్యాంకులు కలిసి ఈ పరిహారాన్ని అందిస్తాయి. నష్టం రూ.29,412 కంటే తక్కువగా ఉంటే ఆర్బీఐ 65శాతం చెల్లిస్తుంది. మిగిలిన 20 శాతం కస్టమర్ బ్యాంకు, డబ్బులు జమ చేసిన బ్యాంక్ పంచుకుంటాయి. ఇక నష్టం రూ.29,412 నుంచి రూ.50 వేల మధ్య ఉంటే ఆర్బీఐ రూ.19,118 అందిస్తుంది. ఇక రూ.2,941 సబంధింత బ్యాంకులు చెల్లిస్తాయి. జులై 1వ తేదీ నుంచి ఈ ఆర్థిక సాయం అందించే కార్యక్రమం అమల్లోకి రానుంది.

## గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ జీతం ఎంతో తెలుసా..? ఈ లెక్కలు తెలిస్తే నోరెళ్లబెడతారు..




తమిళనాడులోని ఒక సాధారణ మధ్యతరగతి గది నుండి.. సిలికాన్ వ్యాలీలోని గూగుల్ సామ్రాజ్యం వరకు.. సుందర్ పిచాయ్ ప్రస్థానం ఎందరికో ఆదర్శం. అయితే ఇప్పుడు ఆయన అందుకోబోతున్న జీతం వింటే మాత్రం ఎవరైనా కళ్లు తేలేయాల్సిందే. జీతం అంటే లక్షల్లోనో, కోట్లలోనో ఉంటుందని అనుకుంటారు. కానీ మన గూగుల్ బాస్ సుందర్ పిచాయ్ రేంజ్ వేరు. ఆయన జీతం ఎంతంటే..?

గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ జీతం ఎంతో తెలుసా..? ఈ లెక్కలు తెలిస్తే నోరెళ్లబెడతారు..ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ మాతృ సంస్థ ఆల్ఫాబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ మరోసారి వార్తల్లో నిలిచారు. 2004లో గూగుల్‌లో ఒక సాధారణ మేనేజర్‌గా చేరిన సుందర్ పిచాయ్.. గూగుల్ క్రోమ్, ఆండ్రాయిడ్ వంటి కీలక ప్రాజెక్టులను విజయవంతంగా నడిపించి 2015లో గూగుల్ సీఈఓగా బాధ్యతలు చేపట్టారు. 2019 నుండి ఆల్ఫాబెట్ సీఈఓగా కూడా కొనసాగుతున్నారు. ఆల్ఫాబెట్ సంస్థ ప్రకటించిన కొత్త వేతన సవరణల ప్రకారం.. పిచాయ్ రాబోయే మూడేళ్లలో సుమారు రూ.6,300 కోట్ల భారీ ఆదాయాన్ని అందుకోబోతున్నారు. తమిళనాడులోని ఒక మధ్యతరగతి కుటుంబం నుండి గూగుల్ సామ్రాజ్య అధినేతగా ఎదిగిన ఆయన ప్రస్థానంలో ఇది మరో మైలురాయి. చాలామంది ఇది కేవలం నెలవారీ జీతం అనుకుంటారు, కానీ ఈ రూ. 6,300 కోట్లు వివిధ విభాగాల నుండి లభించే లాభాల సమాహారం.

ఆదాయం ఎలా వస్తుందంటే?

సుందర్ పిచాయ్ అందుకునే ఈ భారీ మొత్తం కేవలం జీతం మాత్రమే కాదు.. వివిధ రూపాల్లో ఆయనకు అందనుంది. రాబోయే మూడేళ్ల కాలానికి కలిపి దాదాపు రూ. 60 కోట్ల బేసిక్ శాలరీ వస్తుంది. కంపెనీ పనితీరు ఆధారంగా ఆల్ఫాబెట్ నుండి రూ.2,300 కోట్ల విలువైన షేర్లు, గూగుల్ సెల్ఫ్ డ్రైవింగ్ టెక్నాలజీ విభాగం వేమోలో పిచాయ్‌కు ఉన్న వాటా ద్వారా రూ.2,300 కోట్లు లభించే అవకాశం ఉంది. డ్రోన్ డెలివరీ సర్వీస్ విభాగం ద్వారా మరో రూ.750 కోట్లు ఆదాయం రానుంది. ఇవి కాకుండా మరో రూ.800 కోట్ల ఆదాయం స్టాక్ వెస్టింగ్ రూపంలో చేరనుంది.

గూగుల్ తన జెమిని వంటి ఏఐ మోడల్స్‌తో మైక్రోసాఫ్ట్, ఓపెన్ ఏఐ వంటి సంస్థలతో పోటీ పడుతోంది. ఈ క్లిష్ట సమయంలో కంపెనీని సమర్థవంతంగా నడిపిస్తున్నందుకు, భవిష్యత్తు ప్రాజెక్టులైన వేమో, వింగ్ వంటి వాటిని లాభాల బాట పట్టించినందుకు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు ఈ భారీ ప్రోత్సాహకాన్ని ఖరారు చేశారు.

## గల్ఫ్‌లో చిక్కుకున్న వారికి భారత సర్కార్ భరోసా.. ఎప్పటి వరకు ఎంత మందిని తీసుకువచ్చారంటే..!




ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా యుద్ధం కొనసాగుతోంది. అమెరికాతో చర్చించేదిలేదన్న ఇరాన్ మంకుపట్టు కారణంగా గల్ఫ్‌లో ఇప్పటికీ అవే టెన్షన్లు. ఇప్పటివరకు యుద్ధంలో 1,300 మందికిపైగా చనిపోయారు. గల్ఫ్ దేశాలకు ఇరాన్ క్షమాపణలు చెప్పి, దాడులు చెయ్యబోమని ఇరాన్ హామీనిచ్చినా.. జనానికి పరేషాన్లు తప్పడం లేదు. ముఖ్యంగా యుద్ధ ప్రభావం ఉన్న భారతీయులు స్వదేశం బాట పడుతున్నారు.ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా యుద్ధం కొనసాగుతోంది. అమెరికాతో చర్చించేదిలేదన్న ఇరాన్ మంకుపట్టు కారణంగా గల్ఫ్‌లో ఇప్పటికీ అవే టెన్షన్లు. ఇప్పటివరకు యుద్ధంలో 1,300 మందికిపైగా చనిపోయారు. గల్ఫ్ దేశాలకు ఇరాన్ క్షమాపణలు చెప్పి, దాడులు చెయ్యబోమని ఇరాన్ హామీనిచ్చినా.. జనానికి పరేషాన్లు తప్పడం లేదు. ముఖ్యంగా యుద్ధ ప్రభావం ఉన్న భారతీయులు స్వదేశం బాట పడుతున్నారు. ప్రభుత్వం కూడా డిపోర్టేషన్ ప్రక్రియ వేగవంతం చేసింది. వార్‌జోన్‌లో చిక్కుకున్న భారతీయులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బ్యాక్ టు భారత్ అంటున్నారు. మిడిలీస్ట్‌లోని కొన్ని దేశాలు ఎయిర్‌స్పేస్‌ని పాక్షికంగా ఓపెన్ చేవడం, విమానాల రాకపోకలు పునరుద్ధరించడంతో భారతీయులను వెనక్కి తీసుకొచ్చే ప్రక్రియ వేగవంతమైంది. యుద్ధం మొదలైనప్పటి నుంచి వారం రోజుల్లో గల్ఫ్ దేశాల నుంచి 52 వేల మంది భారతీయులు సురక్షితంగా స్వదేశానికి తిరిగొచ్చినట్టు లెక్క తేల్చింది విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ.

మార్చి 1 నుంచి 7 వరకు కమర్షియల్ ఫ్లయిట్లు, నాన్-షెడ్యూల్డ్ రెస్క్యూ ఫ్లయిట్లు.. మొత్తం 280 మిమానాల్లో భారతీయుల తరలింపు జరిగింది. విమానాలు అందుబాటులో లేనివారి కోసం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా తరపున హెల్ప్‌లైన్లు, కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటయ్యాయి. విదేశాల్లో ఉన్న భారతీయు భద్రత, సంక్షేమమే ఫస్ట్ ప్రయారిటీగా పనిచేస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. గల్ఫ్ దేశాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న భారత దౌత్య బృందాలు, లోకల్ అథారిటీస్‌తోను, కమ్యూనిటీ గ్రూప్స్‌తోనూ టచ్ ఉన్నాయి.కానీ, ప్రపంచవ్యాప్తంగా యుద్ధభయం ఆవరించిన 15 దేశాల్లో భారతీయుల ఉనికి ఉంది. అత్యధికంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో 35 లక్షలకు పైగా భారతీయులు ఉన్నారు. ఆ తర్వాతి స్థానం సౌదీ అరేబియా. దాదాపు పాతిక లక్షలమంది సౌదీలో చిక్కున్నారు. కతార్, కువైట్‌లో కూడా పదేసి లక్షల మంది భారతీయులు వర్క్ వీసా మీద ఉన్నారు. మొత్తం 15 దేశాల్లో కోటీ పది లక్షల మంది వార్‌జోన్‌లో చిక్కుకున్నట్టు లెక్కుంది.గల్ఫ్ ప్రాంతంలో భవననిర్మాణం, హాస్పిటల్స్, ఫ్యాక్టరీల్లో పనిచేయడానికి వెళ్లిన ఇండియన్స్ మిలియన్ల సంఖ్యలో ఉంటారు. స్థానికంగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డప్పుడు వాళ్లందరి భద్రత ప్రశ్నార్థకంగా మారుతుంది.

# స్పీకర్‌పై అవిశ్వాసం..


# ఎన్డీయే Vs విపక్షాలు.. ఎవరి బలం ఎంతంటే..?



దేశంలో ఎండలు ముదురుతున్న వేళ.. పార్లమెంట్ రెండో విడత బడ్జెట్ సమావేశాలు రాజకీయ వేడిని పతాక స్థాయికి చేర్చనున్నాయి. మార్చి 9 నుంచి ప్రారంభం కానున్న ఈ సమావేశాల్లో అందరి దృష్టి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపైనే ఉంది. స్పీకర్ పక్షపాత వైఖరితో వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ 118 మంది విపక్ష ఎంపీలు ఇచ్చిన ఈ నోటీసు, సభలో తీవ్ర చర్చకు దారితీయనుంది.దేశంలో ఎండలు ముదురుతున్నట్లే.. పార్లమెంట్ రెండో విడత బడ్జెట్ సమావేశాలు అధికార విపక్షాల మధ్య రాజకీయ వేడిని మరింత పెంచనున్నాయి. మార్చి 9 నుంచి ఏప్రిల్ 2 వరకు జరిగే పార్లమెంట్ సమావేశాల్లో స్పీకర్ ఓం బిర్లా పై అవిశ్వాస తీర్మానం,బడ్జెట్ చర్చలు, డిమాండ్స్ ఫర్ గ్రాంట్స్, ఫైనాన్స్ బిల్లు సహా ఇతర బిల్లులపై చర్చలు జరగనున్నాయి. మొదటి విడతలో ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం, 2026-27 వార్షిక బడ్జెట్ ప్రవేశ పెట్టడం,రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ, బడ్జెట్ ఆమోదం జరిగింది. తొలిసారి లోక్ సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మా.. ప్రధాని ప్రసంగం లేకుండానే ఆమోదం పొందింది. భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందం,మాజీ ఆర్మీ చీఫ్ నారావణే ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తక వివాదం, ప్రతిపక్ష నేతను మాట్లాడనీయకుండా స్పీకర్ అడ్డుకోవడం,లోక్ సభ నుంచి 8 మంది ఎంపీల సస్పెన్షన్, ప్రధాని మోదీ పై విపక్ష మహిళా ఎంపీల దాడి ఆరోపణలు, స్పీకర్ పై విపక్ష ఎంపీల అవిశ్వాస తీర్మానం తో తొలి విడత బడ్జెట్ సమావేశాలు ముగిశాయి.

### స్పీకర్ పై అవిశ్వాస తీర్మానం ఎందుకంటే..?

పార్లమెంట్ రెండో విడత బడ్జెట్ సమావేశాల్లో మొదటి రోజే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం పై చర్చ, ఓటింగ్ జరగనుంది. విపక్ష సభ్యులు ఇచ్చిన నోటీసు ప్రకారం.. కాంగ్రెస్ ఎంపీలు ముహమ్మద్ జావేద్, కె.సురేశ్, మల్లు రవి ముగ్గురు ఈ అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్నారు. స్పీకర్ ఓం బిర్లా పక్షపాత ధోరణి చూపుతున్నారని, నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదని విపక్ష ఎంపీలు ఆరోపిస్తున్నారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో పాటు ఇతర విపక్ష నాయకులకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదనీ, మహిళా విపక్ష ఎంపీలపై అనుచిత ఆరోపణలు చేశారనీ ప్రజా సమస్యలు లేవనెత్తినందుకు 8 మంది విపక్ష ఎంపీలను పూర్తి సమావేశానికి సస్పెండ్ చేశారనీ విపక్షాలు ఆరోపిస్తున్నాయి. అయితే అధికార పార్టీ బీజేపీ,ఎన్‌డీఏ సభ్యులు మాజీ ప్రధాన మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేసినా ఎలాంటి చర్య తీసుకోలేదని వివాదాస్పద విషయాల్లో బహిరంగంగా అధికార పార్టీకి మద్దతిచ్చారని విపక్షాలు మండిపడుతున్నాయి. స్పీకర్



రాజ్యాంగబద్ధంగా వ్యవహరించడం లేదని 118 మంది విపక్ష ఎంపీలు లోక్ సభ సెక్రటరీ జనరల్‌కి ఫిబ్రవరి 10 తేదీన అవిశ్వాస తీర్మానం ఇచ్చారు. తీర్మానంలో స్పీకర్ ఇకపై సభలో అన్ని పార్టీల నమ్మకాన్ని కోల్పోయారనీ స్పీకర్ పక్షపాత వైఖరి సభ్యుల హక్కులను దెబ్బతీస్తోందనీ సభ సాఫీగా నడవకుండా చేస్తోందనీ ఆరోపించారు..

### అవిశ్వాస తీర్మాన ప్రక్రియ

రాజ్యాంగం ఆర్టికల్ 94 సి ప్రకారం.. తీర్మానం ప్రవేశపెట్టడానికి కనీసం 50 మంది సభ్యులు నిలబడి మద్దతు తెలపాలి. దీనికి అనుగుణంగా అవిశ్వాస తీర్మానంపై చర్చ, ఓటింగ్ జరుగుతుంది. స్పీకర్ చర్చలో పాల్గొని ఓటు వేయవచ్చు కానీ అధ్యక్షత వహించలేరు. ఆయన అధికార పార్టీ సభ్యుల మధ్య కూర్చోవచ్చు. కానీ ఓం బిర్లా ఈ అవిశ్వాస తీర్మాన ప్రక్రియకు దూరంగా ఉంటున్నట్లు ప్రకటించారు. అవిశ్వాస తీర్మానం నోటీసులు ఇచ్చిన తరువాత నిబంధనల ప్రకారం 14 రోజులకు సమయం పూర్తయినందున అవిశ్వాస తీర్మానం అంశాన్ని పార్లమెంట్ లిస్ట్ ఆఫ్ బిజినెస్ లో చేర్చారు. ఇప్పటికే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు మూడు రోజులపాటు పార్లమెంట్ సమావేశాలకు తప్పనిసరిగా హాజరుకావాలంటూ తమ ఎంపీలకు విప్ జారీ చేశాయి. అవిశ్వాస తీర్మానంపై చర్చకు 10 గంటలకు పైగా సమయం కేటాయించారు. స్పీకర్ తొలగింపు ప్రక్రియను ఆర్టికల్ 94సి లో స్పష్టంగా పొందుపరిచారు. దాని ప్రకారం అవిశ్వాస తీర్మానం సాధారణ మెజారిటీతో నెగ్గితే స్పీకర్ ఉద్వాసనకు గురవుతారు. అవిశ్వాస తీర్మానం కోసం నోటీసివ్వడంతో ఈ ప్రక్రియ మొదలవుతుంది. రాజ్యాంగ పదవులు, సంస్థలను అగౌరవపరచడంలో కాంగ్రెస్ పాత్రను హైలైట్ చేయాలని బీజేపీ, ఎన్డీఏ ఎంపీలు నిర్ణయించారు. స్పీకర్ ఏకపక్షంగా వ్యవహరించడం,ప్రతిపక్ష నేతను మాట్లాడనియకపోవడం,ఎంపీల సస్పెన్షన్,బిజెపి ఎంపీలకు అనుకూలంగా స్పీకర్ వ్యవహరించిన అంశాలను కాంగ్రెస్,విపక్ష ఎంపీలు లేవనెత్తనున్నారు.

స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం చర్చకు సభకు ప్యానెల్ స్పీకర్ అధ్యక్షత వహిస్తారు. అవిశ్వాస తీర్మానానికి కాంగ్రెస్, డీఎంకే,ఆర్జేడీ,వామపక్షాలు,శివసేన, ఎన్సిపీ, తృణమూల్ కాంగ్రెస్ స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇవ్వనున్నాయి. స్పీకర్ పై అవిశ్వాస తీర్మానం ఆమోదం పొందాలంటే లోక్ సభ సంఖ్యాబలంలో సభకు హాజరైన వారిలో సగానికి పైగా ఎంపీలు తీర్మానానికి మద్దతు తెలపాలి. అయితే ప్రస్తుతం ఎన్‌డీఏకు బలమైన మెజారిటీ ఉండటంతో తీర్మానం ఆమోదం పొందే అవకాశం లేదు. ఇటీవల కోటా ఎయిర్ పోర్టు శంకుస్థాపన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ స్పీకర్ ఓం బిర్లాను అత్యంత నిష్పక్షపాతంగా, గౌరవప్రదంగా, సభను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని ప్రశంసించారు.

### ఇప్పటివరకు అలాంటి లేదు..

స్పీకర్‌పై ఇప్పటికే దాకా మూడుసార్లు అవిశ్వాస తీర్మానాలు పెట్టినా, రెండుసార్లు ఓటింగ్ దాకా వచ్చినా అవి వీగిపోయాయి. ఓటింగ్‌కు హాజరైన ఎంపీలలో సగానికంటే ఎక్కువ ఓట్లు అవిశ్వాసానికి వ్యతిరేకంగా ఉండటం వల్ల తీర్మానం వీగిపోయింది. గతంలో స్పీకర్లు జీవీ మౌలాంకర్ (1954), హుకుంసింగ్ (1966), బలరాం జాఖడ్ (1987)పై విపక్షాలు అవిశ్వాస తీర్మానాలిచ్చినా అవి వీగిపోయాయి.


### పార్లమెంట్ లో సంఖ్యాబలాలు


స్పీకర్ పై అవిశ్వాస తీర్మానం పాస్ కావాలంటే రాజ్యాంగం ఆర్టికల్ 94(ఎ) ప్రకారం సభలో హాజరైన, ఓటు వేసిన సభ్యులలో సాధారణ మెజారిటీ సగానికంటే ఎక్కువ అవసరం. అంటే అవిశ్వాస తీర్మానం ఆమోదం పొందాలంటే 273 మంది మద్దతు అవసరం ప్రస్తుతం ఇండియా బ్లాక్ మొత్తం బలం సుమారు 234 సీట్లు విపక్షాలు అన్నీ ఓటు వేసినా చీణూ మెజారిటీని దాటలేవు దీంతో తీర్మానం వీగిపోయే అవకాశమే ఎక్కువ. అధికార చీణూ బలం సుమారు 293 సీట్లుగా ఉంది. దీనికి తోడు ఎన్డీఏ లో లేని పార్టీలు వైసీపీ, శిరోమణి అకాలీదళ్, స్వతంత్ర ఎంపీల మద్దతు కలిస్తే అధికార పక్షం బలం 300 పై మార్కుకు చేరుతుంది. చీణూకు బలమైన సంఖ్యాబలం ఉండటంతో స్పీకర్ ఓం బిర్లా ఆయన స్థానంలో కొనసాగే అవకాశమే ఎక్కువగా ఉందిలోక్‌సభలో గందరగోళం జరగకపోతే వింత. ఎప్పుడైతే 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కొత్త బలపడి 99 సీట్లు తెచ్చుకుంటే.. అప్పుడే అందరూ ఊహించారు. ఇక ప్రతిపక్షం ప్రశాంతంగా ఉండదని. అదే జరుగుతోంది. ఎప్పుడు లోక్‌సభ సమావేశాలు జరిగినా.. ప్రతిపక్షం ఆందోళనలతో అట్టుడికిస్తోంది. ఇవాళ కూడా సభ ప్రారంభం కాగానే.. కాంగ్రెస్, టీఎంసీ సహా ఇండియా కూటమి విపక్షాలు... లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు సిద్ధమయ్యాయి. ఈ నిర్ణయాన్ని ఉదయం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఇంట్లో జరిగిన విపక్షాల భేటీలో తీసుకున్నారు.

### ప్రధాన కారణాలు:

లోక్‌సభలో ప్రతిపక్షానికి బలం లేదు. అధికార ఎన్డీయే పక్షానికి ఫుల్ మెజార్టీ ఉంది. పేరుకి సంకీర్ణ కూటమి అయినా.. ఎక్కడా తొణకని స్థితిలో ఉంది బీజేపీ. అలాంటప్పుడు స్పీకర్‌పై అవిశ్వాసం పెడితే ఏమవుతుంది. వీగిపోతుంది. అయినా కాంగ్రెస్ ఎందుకీ మూవ్ అంటే.. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి మాట్లాడే అవకాశం స్పీకర్ ఇవ్వట్లేదని కాంగ్రెస్ అంటోంది. మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎం.ఎం. నరవణె పుస్తకంపై చర్చకు అనుమతించకపోవడం మరో కారణంగా చెబుతోంది. ఇండియా-యూఎస్ వాణిజ్య ఒప్పందంపై చర్చకు స్పీకర్ నిరాకరించడాన్ని కూడా ఒక కారణంగా చెబుతోంది. అధికార పక్షానికే ప్రాధాన్యం ఇస్తున్నారనీ.. 8 మంది విపక్ష ఎంపీలను సెషన్ మొత్తానికి సస్పెండ్ చేశారనీ.. ఇవన్నీ తప్పుడు నిర్ణయాలుగా చెబుతున్న కాంగ్రెస్.. అవిశ్వాస తీర్మానం పెట్టాలనుకుంది.

# శారీరక అవసరాలు మధ్య నలిగిపోతున్న ఆధునిక స్త్రీ కథ నాతి చరామి






స్త్రీ జీవితాలను, జీవన అనుబంధాలను, అవసరాలను ప్రధాన అంశాలుగా తీసుకుని ఎన్నో సినిమాలు వచ్చాయి. కాని మన దేశంలో స్త్రీ శారీరిక అవసరాలను కండిషనింగ్ చేస్తున్న సమాజం గురించి సినిమా ద్వారా చర్చించడానికి ఆసక్తి చూపిన దర్శకులు చాలా కొద్దిమందే. కారణం, ఇది చాలా సున్నితమైన విషయం అవడం. ఈ విషయంపై స్త్రీ ఆలోచనలను నిజాయితీగా వ్యక్తీకరించేటప్పుడు ఏ మాత్రం చిన్న తప్పు జరిగినా ఆ పాత్ర ద్వారా స్త్రీ వ్యక్తిత్వమే మారిపోయి ఆమె కేవలం సెక్స్ మానియాక్‌గా ప్రేక్షకుల దృష్టిలో నిలిచిపోతుంది. కొన్ని సినిమాలు ఈ విషయాన్ని ప్రస్తావించినా, ఆ పాత్రలు ప్రేక్షకుల సానుభూతిని, అభిమానాన్ని సమాన స్థాయిలో సంపాదించలేకపోయాయి. సెక్స్ అనే విషయం పట్ల ముఖ్యంగా స్త్రీకి సంబంధించినప్పుడు అది ఒక అవసరంగా కాక బాధ్యతగా మాత్రమే అంగీకరించే సంస్కృతి మన సమాజంలో నాటుకుపోయింది. ఇదే సమాజం పురుషుని విషయంలో సెక్స్ ఒక అత్యవసరమైన విషయంగా అంగీకరిస్తుంది. అందుకే భార్య చనిపోయిన భర్తకు వెంటనే మరో వివాహం చేసుకునే అవకాశం కల్పించింది. భార్య సంసార సుఖానికి పనికి రాకపోతే ఆ భర్తకు మరో వివాహం చేసుకునే వెసలుబాటుని ఈ సమాజం ఇచ్చింది. వేశ్యా వ్యవస్థను ఈ విషయంగానే సమాజం బతికించుకుంటూ వస్తుంది. పురుషుని జీవితంలో సెక్స్‌ను ఓ అతి పెద్ద అవసరంగా, సహజమైన ప్రక్రియగా భావించే సమాజం, అదే శారీరిక సుఖాన్ని స్త్రీ విషయానికి వస్తే ఓ భాద్యతగా, నైతికతకు చిహ్నంగా ఉంచి ఆమెపై ఎన్నో అంక్షలను విధించింది. నైతికత అనే విషయాన్ని కాసేపు ప్రక్కన పెట్టి స్త్రీ విషయంలో కూడా ఇదే ఉదార భావాన్ని చూపే పరిస్థితులు సమాజంలో లేకపోవడం వెనుక ఉన్న రాజకీయం గురించి మాట్లాడుకోవలసిన అవసరం ఇప్పటికన్నా ఉంది. ఈ సంభాషణను ప్రస్తావించకుండా జెండర్ సెన్సిటివిటి గురించి పూర్తిగా చర్చించలేం. ఇది నిజంగా చాలా సున్నితంగానూ లోతుగాను చర్చించవలసిన విషయం. ఇది విచ్చలవడితనాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో చేయవలసిన చర్చ కాదు. స్త్రీ పరంగా ఎన్నో మానసిక సమస్యలు, రోగాలు, స్త్రీ స్వభావాలలోని మార్పుల గురించి అర్థం చేసుకుని కొన్ని సంస్కరణలు దిశగా సమాజాన్ని నడిపించడానికి జరపవలసిన చర్చ. అప్పటికీ అణచబడిన శారీరిక అవసరాలు స్త్రీ మెదళ్ళపై పని చేసే విధానం, వారిలో ఎన్ని మానసిక రుగ్మతలకు కారణమవుతుందో ఫ్రాయిడ్ లాంటి మానసిక విశ్లేషకులు చెప్పే ప్రయత్నం చేసారు. చలం లాంటి రచయితలు తెలుగులో ఈ విషయం పై పెద్ద చర్చలనే లేవనెత్తారు. అయినా ఇటువంటి విషయాలపై గంభీరమైన చర్చలు మన సమాజంలో ఎప్పుడూ జరగవు. స్త్రీ శారీరక అవసరాలు, కోరికల విష యానికి వస్తే చాలా అసహ్యంగానూ, చులకనగానూ స్త్రీలను ప్రస్తావించే పురుషులే అధికం. ముఖ్యం గా ఈ విషయంగా స్త్రీని ఉప యోగిం చుకునే పరిస్థితులే సమాజంలో ఎక్కువగా ఉన్నాయి. కాని స్త్రీ అవసరాల పట్ల ఓ పాజిటీవ్ దృక్పధంతో చర్చ జరపాలనే ఉద్దేశంతో చాలా బోల్డ్ గానూ సున్నితంగానూ ఎక్కడా స్త్రీ వ్యక్తిత్వాన్ని కించ పరచకుండా, ఆమెను చులకన చేయకుండా కన్నడ భాషలో వచ్చిన సినిమా "నాతిచరామి"2018 లో వచ్చిన ఈ సినిమాకు దర్శకత్వం వహించింది మన్సోరే. శృతి హరిరన్, సంచారి విజరు, శరణ్య, ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమాకు ఐదు జాతీయ పురస్కారాలు లభిం చాయి. గౌరీ అనే ఓ స్త్రీ భర్త ఆక్సిడేంట్ లో మరణిస్తాడు. ప్రేమించి వివాహం చేసుకున్న భర్త మరణం ఆమెను కృంగదీస్తుంది. ఆ భర్త జ్ఞాపకాలను ఆమె దూరం చేసుకోలేకపోతుంది. అతనికి సంబంధించిన ప్రతి చిన్న వస్తువును కూడా తన ఇంట్లో అదేస్థానంలో ఉంచి అతనున్న ట్టుగానే జీవిస్తూ ఉంటుంది. ప్రతి రోజూ అతని కిష్టమైన పూలను అతని ఫోటో దగ్గర పెట్టడం ఏ సందర్భంలోనూ ఆమె మరచిపోదు. అతని స్థానంలో మరెవ్వరినీ దగ్గరకు రానివ్వలేకపోతుంది. పోయిన భర్తపై ఆమె చూపే ఈ శ్రద్ధ వల్ల ఆమె జీవితంలో ముందుకు సాగలేకపోతుందని శ్రేయోభిలాషులు ఆమె గురించి అనుకుంటూ ఉంటారు. గౌరి తల్లిదండ్రులు ఆమెకు మళ్ళీ వివాహం చేయాలనుకుం టారు. కాని ఆమెను వివాహం చేసుకోవాలనుకునే బంధువు ఆమె ఆర్థిక స్టేటస్‌ను, ఉద్యోగాన్ని కోరుకుంటున్నాడని, గౌరికి అర్థం అవుతుంది. అందుకే తాను వివాహం చేసుకోనని తల్లిదండ్రులతో చెబుతుంది. రెండో వివాహం విషయంలో స్త్రీ కుండే ఆప్షన్స్ ఎంత తక్కువో ఆమెకు తెలుసు. ఓ ఉన్నతమైన ఉద్యోగంలో ఉంటూ, అదే స్థాయి జీవితాన్ని, ఆలోచనలను పంచుకోగల వ్యక్తి స్త్రీకి రెండో భర్తగా రావడం సాధారణంగా చాలా మంది స్త్రీల జీవితాలలో జరగదు. వివాహం అనే బంధం కోసం తనకే మాత్రం సరిపోని వ్యక్తితో జీవించడానికి గౌరి సిద్దపడదు. ఇక ఆమె ఉద్యోగం చేసే చోట ఆమె ఒంటరితనాన్ని ఉపయోగిం చుకుని ఆమెకు శారీరికంగా దగ్గరవ్వాలని చూసే వ్యక్తులు చాలా మంది ఉంటారు. తననో శరీరంగా మాత్రమే చూడాలనుకునే ఆ మగవారికి ఎదురు తిరిగి వారిలోని ద్వంద్వ బుద్దిని బైటపెట్టి వారికి బుద్ధి చెపుతుంది గౌరి. కాని ఆమె శరీరం తోడు కోరుకుంటూ ఉంటుంది. శరీరం కోరే కోరికల కారణంగా చాలా అలజడికి ఆమె గురవుతూ ఉంటుంది. తల్లిదండ్రులు చూపే వారిని వారి స్వార్థాన్ని గ్రహిస్తూ పెండ్లి చేసుకుని జీవితంలోని ఆహ్వానించడానికి ఆమె సిద్ధంగా ఉండదు. అలా అని తన శరీరాన్ని ఆకలితో చూసే వ్యక్తులకు లొంగిపోవ దానికి ఆమె ఇష్టపడదు. కాని ఆమె శరీరం ఓ తోడు కోసం కలవరిస్తూ ఉంటుంది. ఈ బాధ తప్పించుకోవడానికి ఆమె స్నేహితులు ఆమెకో డేటింగ్ యాప్ చూపించి, దాని ద్వారా తన బాధ తీర్చుకొమ్మని చెబుతారు. గౌరి ఓ వ్యక్తిని ఆన్‌లైన్‌లో ఈ యాప్ ద్వారా పరిచయం చేసుకుని అతన్ని ఇంటికి ఆహ్వానిస్తుంది కూడా. కాని అలా వచ్చిన అతను గౌరి జీవిస్తున్న విధానాన్ని గమనించి ఆమె భర్తను ఇంతగా తన స్మృతులలో ఉంచుకుని మరో వ్యక్తిని కోరుకోవడం వెనుక సెక్స్ కన్నా మించిన మరో అవసరం ఉందని, తాను ఆమెకు ఆ కాసేపు కూడా భర్తగా మారలేనని చెప్పి వెళ్ళిపోతాడు. శారీరిక కోరకలని నియంత్రించుకోలేని తన అశక్తత, భర్తను మరచిపోవడానికి ఇష్టపడని తన ప్రేమ వీటి మధ్య నలిగిపోతున్న గౌరి సైక్రియాటిస్టుని సంప్రదిస్తుంది. సమాజం నియంత్రించలేని అవసరాల మధ్య మనిషి నిత్యం పోరాడుతూనే ఉంటాడని అతనితో జరిపిన సంభాషణతో ఆమె అర్థం చేసుకుంటుంది. తన అవసరాలు, సమాజం విధించే నైతిక సూత్రాల మధ్య సంయమనం కుదుర్చుకోవడం కోసం మనిషి చేసే కృషి ఎంత ఒత్తిడికి గురి చేస్తుదో అర్థం అయిన తరువాత తాను ఈ ఒత్తిడిని, నీతికి కట్టుబడి ఉంటూ, తన స్వాతంత్ర్యం, ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ఎలా జయించాలో ఆమెకు అర్థం కాదు. ఇదే సమయంలో ఆమెకు సురష్ అనే ఓ ఇంజనీర్‌తో పరిచయమవుతుంది. ఇతను వివాహితుడు. జీవితంలో పైకి రావాలని కలలుకనే ఓ సగటు మానవుడు. విధి లేని పరిస్థితులలో ఓ పల్లెటూరి పిల్లను వివాహం చేసుకున్నానని నిత్యం కుమిలిపోతూ సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా ఓ మెట్టు ఎదగాలని నిరంతరం అర్థం కాని కోపంతో రగిలిపోతూ ఉంటాడు. సురేష్ భార్య, భర్త దగ్గర ప్రేమ దొరకక, భర్త తనను కనీసం మనిషిగా గుర్తించకపోవడంతో తీవ్రమైన ఒంటరితనంలో జీవిస్తూ ఉంటుంది. భార్య మనసు అర్థం చేసుకోలేని సురేష్ ఆమెలోని నిరాశను గుర్తించక, తన జీవితంలోని చీకటికి ఆమే కారణం అని ఆమెపై కోపాన్ని చూపుతూ ఉంటాడు. తన అవసరాలు తీర్చుకోవడానికి ఆమెను ఓ వస్తువులా ఉపయోగించుకుంటూ ఉంటాడు. కాని పరస్త్రీ పొందు కోసం జంతువులా సురేష్ ఆశపడక పోవడం గౌరిని ఆకర్షిస్తుంది. అతనిలోని ఆ మంచితనాన్ని ఆమె ఇష్టపడుతుంది. భార్య దగ్గర అతను ప్రదర్శించే కఠినత్వం బైట అతను చూపకపోవడం కారణంగా గౌరి సురేష్‌లో మరో మనిషిని చూస్తుంది. అతన్ని ఇష్టపడుతుంది.

తన శారీరక కోరిక తీర్చమని నిసిగ్గుగా అడుగుతుంది. ఓ స్త్రీ దగ్గర నుంచి ఈ ప్రతిపాదన రావడంతో దిమ్మతిరిగుతాడు సురేష్. ఇలాంటి కోరికను మనసులో పెట్టుకుని స్నేహం ముసుగు వేసుకుని జీవించే మనుషులను అంగీకరించినట్లు తనను సురేష్ అంగీకరించలేక పోవడం వెనుక అతని హిపోక్రసిని గౌరి ఎత్తి చూపుతుంది. గౌరి ప్రస్తావన విని సురేష్ ఆమెకు దూరం అవుతాడు. కాని ఇద్దరికీ ఒకరి పట్ల మరొకరికి ఓ ఇష్టం, గౌరవం ఉంటాయి. గౌరితో పరిచయం అతనిలో ఎప్పుడో చనిపోయిన సున్నితత్వాన్ని, ప్రేమను బైటకు తీసుకువస్తే సురేష్ తో పరిచయం గౌరిలో తాను తన జీవితంలో గతం నుండి బైట పడాలనే అవసరాన్ని గుర్తించేలా చేస్తుంది. ఓ రాత్రి ఇద్దరూ కలిసి గడిపుతారు. గౌరితో ఓ రాత్రి గడిపడానికి ఆమె ఇంటికి వెళ్ళిన సురేష్, తన భార్యకీ గౌరికి ఉన్న ఒకే రకమైన ఇష్టాలను గుర్తిస్తాడు. గౌరి తన ఇంటిని అలంకరించుకునే తీరులోనే తన భార్య కూడా ఉండే ప్రయత్నం చేస్తుందని, కాని తాను చూపే నిర్లక్ష్యం చేసే అవమానాల వల్ల ఆమె అన్నిటిని వదులుకుని ఓ బండరాయిలా జీవిస్తుందని అతనికి అర్థమవుతుంది. గౌరి భర్తను ప్రేమించినట్లే తన భార్య కూడా తనను ప్రేమిస్తుందని, ఆమెను అవమానించి తాను ఆమెను ప్రెమరాహిత్యంలోకి నెట్టి పడేస్తున్నానని అతనికి అర్థం అవుతుంది. ఆ అనుభవం తరువాత అతను తిరిగి తన భార్యను చేరుకుంటాడు. తన కన్నీళ్ళతో ఆమె క్షమను సంపాదిస్తాడు. గౌరి తాను భర్త జ్ఞాపకాలను మదిలో దాచుకుని జీవితంలో ముందుకు సాగాలని నిర్ణయించుకుంటుంది. భర్త జ్ఞాపకాలు గతం అని, తన వర్తమానాన్ని, భవిష్యత్తును తాను నిర్మించు కోవడానికి కృషి చేయాలని అర్థం చేసుకుని ఆ రకంగా జీవించడానికి సిద్ధపడుతుంది. గతించిన భర్తను ఓ జ్ఞాపకంగా మాత్రమే మిగుల్చుకోవడానికి సురేష్‌తో ఆమె పొందిన అనుభవం ఆమెని సిద్ధపరుస్తుంది.

గౌరి, సురేష్‌ల కలయిక వారికి వారి వారి జీవితాలలో ముందుకు సాగడానికి సహాయపడుతుంది. ఈ సంబంధాన్ని వారు కొనసాగిస్తారని దర్శకులు చెప్పరు. కాని ఒక చోట ఇరుక్కుపోయిన వారి జీవితాలు ముందుకు సాగడానికి ఈ అనుభవం వారిని సిద్ధపరిచింది అన్న దిశగా సినిమాను ఆయన ముగించారు. ఈ సినిమా ద్వారా దర్శకులు చర్చకు తీసుకువచ్చిన విషయాలను, ఏ మాత్రం ప్రెజిడీస్ లేకుండా గమనించవలసిన అవసరం ప్రేక్షకులది. స్త్రీకి శారీరిక అవసరాలు ఉంటాయి. అవి ఆమెను కలవర పెడుతూ ఉంటాయి. వాటిపై నియంత్రణ పురుషున్ని బాధించినట్లే స్త్రీని బాధిస్తూ ఉంటుంది అన్నది ప్రధానంగా పరిగణలోకి తీసుకోవలసిన విషయం. వివాహేతర సంబంధాలు గురించి చర్చించేటప్పుడు కొంత సున్నితంగా ఆలోచించ వలసిన అవసరం ఉంటుందనే విషయాన్ని అంగీకరించవలసిన అవసరం కూడా కనిపిస్తుంది.

ముఖ్యంగా శారీరిక అవసరాల దిశగా నైతికత పేరుతో సమాజం స్త్రీ పైనే ఎంతో భారాన్ని ఉంచడం వెనుక రాజకీయాన్ని అర్థం చేసుకునే క్రమంలో ఈ సినిమాను చూడాలి. భర్త మరణించిన స్త్రీ మరో పురుషునితో సంబంధం పెట్టుకోవలసిందేనా, స్త్రీ తన కోరికల కోసం పక్క దారులు తొక్కవలసిం దేనా, ఏం మరో వివాహం చేసుకోవచ్చుగా లాంటి ప్రశ్నలను వేసే ముందు వితంతువుని భార్యగా స్వీకరించే క్రమంలో ఆమెని సెకెండ్ హాండ్గా మాత్రమే చూస్తూ ఆ వివాహం ద్వారా తాము ఇచ్చేదానికన్నా పొందే లాభాన్ని లెక్కలు వేసుకుంటూ ఆమెను వివాహం చేసుకోవాలనుకునే పురుషుల నైజాన్ని ప్రశ్నించవలసిన అవసరం కూడా ఈ సినిమా కల్పిస్తుంది. ఓ పురుషునితో జీవించిన స్త్రీని, ఓ స్త్రీతో సంబంధం ఉండిన పురుషుడిని ఒకే దృష్టితో చూడలేని సమాజం కల్పించే ఒత్తిడి కారణంగా ఎక్కువగా స్త్రీ నష్టపోతుందనే సత్యాన్ని కూడా ఈ సినిమా ప్రస్తావిస్తుంది. ఈ సినిమా లో గౌరి ఎన్నుకున్న మార్గం అందరి స్త్రీలకు నిస్సందేహంగా వర్తించదు. వర్తించకూడదు కూడా. కాని ఆమె ఎన్నుకున్న మార్గం వెనుక సమాజంలో స్త్రీ అవసరాలను తక్కువ దృష్టితో చూసే పురుషాధిక్య భావజాలం ఉంది. నైతికత అనే విషయం కారణంగా తీవ్రమైన ఒత్తిడిని అనుభవించవలసిన స్త్రీల జీవన సత్యం ఉంది. "నాతిచరామి" ఈ విషయాలన్నిటినీ చర్చించే అవసరాన్ని కల్పించిన సినిమా. ఈ సినిమాకు సంభషణలే చాలా బలం. ముఖ్యంగా సైక్రియాటిస్టుతో గౌరి జరిపే సంభాషణలు సమాజం, మనిషి మధ్య జరిగే సంఘర్షణలోని ఎన్నో పార్శ్వాలను స్పష్టపరుస్తాయి. అందరికీ ఈ సినిమా నచ్చకపోవచ్చు కాని ఎవరూ ఆలోచించడానికి ఇష్టపడని, ధైర్యం చేయనై కొన్ని విషయాల పట్ల మనలో అలజడికి మాత్రం కారణం అవగల సినిమాగా దీన్ని ప్రస్తావించుకోవాలి.

## ఒక పదం పుట్టాలేగానీ



ఒక పదం పుట్టాలేగానీ కడుపులోంచి
దాన్ని పట్టుకుని ఇక అల్లుతుంది
లోపలి జిజ్ఞాస సాలెగూడులా
పదాల శృంఖలాలను
వాక్యాల తీగలను
లాగీ లాగీ అటూ ఇటూ
అందమైన చేనేతవస్త్రంలా
ఇంకా సౌష్టవం అమరిక
సొంపున్న నిర్మితిని
పిట్టలు కూడా పొద్దస్తమానం
గడ్డిపోచనో కర్రపుల్లనో
ముక్కున కరుచుకుపోయి
తుర్రుమంటూ ఎక్కడో నిర్మిస్తాయి
అబ్బురపరిచే ప్రపంచాన్ని!
మెల్లగా అంచెలంచెలుగా
పరిణామం అద్భుత ఆవిష్కరణలు
మననుంచే మనలోంచే
ప్రకృతినుంచే పదార్థంలోంచే
బుద్బుద ప్రేరణలోంచే
దాన్ని చూసి ఏదో ఆకృతి
ఇవ్వాలని తపన దేనికో
ఉపయోగానికి తేవాలని
యాతన ఎందుకో
అర్థం ఆపాదించేవరకూ
అంతరార్థం శోధించేవరకూ
పని పరిపూర్ణమయ్యేవరకు
కొనసాగుతూనే నిరంతరం
దీన్నుంచి భవిష్యత్తరాలు
ఇంకా వేరే నిర్మితుల్లోకి
అడుగులేస్తూ ఆవిష్కరిస్తూ
మున్ముందుకు
వాళ్ళూ ఆపాదిస్తూ
కొత్త వ్యాఖ్యలు చేస్తూ
కొత్త అర్థాలు వెతుకుతూ
సమన్వయంసంతులనం చేకూరుస్తూ
కోల్పోతూ అప్పుడప్పుడు
సమానమైన ఊపిరిని అందరికీ
ఆ అందరూ కలసి-
ఓ వినూత్న ఉషోదయాన్ని తిలకిస్తూ
లేలేత ప్రభాత గీతం!!

# అమ్మకు కవితా నీరాజనం



ఈ ప్రపంచంలోనే అపురూపమైనది, అపూర్వమైనది అమ్మ. అమ్మకు ప్రత్యామ్నాయం లేనేలేదు. అమ్మకు ప్రతిరూపం లేనేలేదు. సృష్టిలో ఎన్ని అనుబంధాలు కలుషితమై పోతున్నా శతాబ్దాల మాతృత్వం మాత్రం కల్మషం లేనిది. కలుషితం కానిది. అమ్మ ఎన్నెన్నో పూల ఆత్మీయతల్ని భుజస్కంధాలపై మోసే రెమ్మ. ఎన్నెన్నో దుఃఖాలను తనలో ఇముడ్చుకొనే కన్నీటి చెమ్మ. ఆమె నవ్వు కురిపించే కాంతులు చీకటిని చిదిమేస్తూ జగమంతా పరచుకునే వెన్నెల కిరణాలు. ఆమె మాట అందించే ఆహ్లాదం పూల సరాగాలతో అలరించే మధుమాసం. అమె ఆత్మీయత వెదజల్లే చల్లదనం ఎదఎదలో ౘ్లమంటూ పారే తొలకరి గానం. ఆమె అనురాగం వినిపించే సుస్వరాల ర%ఝ%రి నడిరేయి సెలయేటి గలగలల సంగీత విభావరి. అనుబంధపు వులితో బ్రతుకుల రాళ్లను మహత్తర శిల్పిలా అందంగా, బహుచందంగా రూపుదిద్దుతుంది. అటువంటి అనంత పార్శ్వాలున్న అమ్మ ప్రేమకు కవిత్వమూ దాసోహమైపోతుంది. అమ్మలో పరకాయప్రవేశం చేసి తానే అమ్మ అయిపోతుంది. మనకు గోరుముద్దలు తినిపిస్తూ వెన్నెలంత అనుభూతుల్ని పంచుతుంది. అమ్మ ఆశీనురాలు కావడానికి తానే సింహాసనం అయిపోతుంది. అమ్మ తలపుల ఆత్మీయతల్ని మన మనసుల్లోకి అలవోకగా వొంపుతుంది. కవిత్వం అమ్మపాట్కె పొటమరిస్తుంది. 'నువు పాడుతుంటే అమ్మా/ అమ్మలందరూ ఒక సముద్రమైమన ఇంటిముందుకు/ పొంగిపొరలుకుంటూరావడంనాకు అగుపించిందమ్మా/ అమ్మా, ఇప్పుడు నీ పాట నా చిటికెన వేలికినువ్వు చేయించిన నీలంరాయి ఉంగరంలా/ తగులుతున్నదమ్మా'('అమ్మచెట్టు' సంకలనం నుంచి)అంటూ అమ్మను విలక్షణ పదచిత్రాలతో కీర్తిస్తారు పైగంబర కవి దేవిప్రియ. అమ్మ పాటను ఉప్పొంగే కడలిలో దర్శించింది కవిత్వం. అమ్మ గొప్పతనాన్ని వర్ణించడానికి, అమ్మ ఆత్మీయతను బేరీజు వేయడానికి పొంగిపొరలి వచ్చే సముద్రానికి మించిన ప్రతీక ఇంకేముంటుంది!?. ఎందరో అమ్మల కలయిక సముద్రమైతే సముద్రం ఎంత శక్తిమంతమైనది అయివుండాలి!?. ఆ శక్తిని పాలపుంతలుగా కురిపించి తానూ శక్తిమంతమైపోయింది కవిత్వం. అమ్మపాటను సముద్రం చేసినందుకు గర్వంగా తలెత్తుకొని తన ఠీవిని ప్రదర్శించింది. తన చిటికెన వేలిని అమ్మ చేయించిన నీలం రాయి ఉంగరం ఎంత ఇష్టంగా హత్తుకుంటుందో అంతే ఇష్టంగా అమ్మపాట తన హృదయాన్ని హత్తుకున్నదంటూ కవి అమ్మకు నీరాజనా లర్పిస్తాడు. ఆ నీరాజనాలతో కవిత్వం చేతులు కలిపి అమ్మకు సమున్నత గౌరవాన్ని కల్పించింది. సముద్రపు పొంగులలో అమ్మకు ఎన్నో హంగులు కల్పించింది. మాతృత్వాన్ని రంగులమయం చేసింది. 'బానిసత్వపు అలుపెరుగని పేగుల్లోంచి/ గుండెల్ని కుతకుతలాడిరచే చెమట చిత్తడుల్లోంచిఆకలి ఊటలు సముద్రాల్కెనా యజమాని ఆజ్ఞలను పాటస్తూ/ సూర్యుడితో పోటీపడే అమ్మఎన్నో దీపాల్ని కళ్లలో పెట్టుకొని చూసినా/ తనివితీరని ఓ పండువెన్నెల జాలిని పాలించే రాజ్యాధినేత్రి.నాలోంచి నన్ను చేదుకొని తరతరాలుతలెత్తుకొని సెల్యూట్ చేసే/ అసలుసిసల్కెన మ్మజెండానావిష్కరించాలి'('అమ్మజెండా' ఖండిక నుంచి)అంటూ శ్రమజీవన సౌందర్యానికి ప్రతీకలా కనిపించే అమ్మను ఆత్మగౌరవ పతాకంగా దర్శించాలని తపిస్తారు కొమ్మవరపు విల్సన్ రావు. ఇక్కడ అమ్మ గుండెలోతుల్లోని ఆర్ద్రతను మరింతగా తడుముతూ ఆవేదన్కె వర్షించింది కవిత్వం. తరతరాల బానిసత్వాన్ని పెంచిపోషించే ఆజ్ఞలను ప్రశ్నించింది. అనంత సముద్రంలో తీరని ఆమె ఆకలి ఊటల్ని దర్శించింది. వేదనను అనుభవిస్తూనే అమ్మ విధిని నిర్వహిస్తూ చూపించే నిబద్ధతను సూర్యుడితో పోల్చింది. పండు వెన్నెల లాంటి, జాలి రాజ్యానికి అధినేత్రి వంటి అమ్మఅస్తిత్వ పోరాటంలో పాలుపంచుకుంది కవిత్వం.

# బంగారం ధరలు

| | | |
|---|---|---|
| హైదరాబాద్ | ₹1,60,750.00 | ₹1,62,750.00 |
| ముంబయి | ₹1,59,785.00 | ₹1,58,785.00 |
| న్యూఢిల్లీ | ₹1,59,895.00 | ₹1,58,895.00 |



## : జీతం తక్కువున్నా లోన్ పక్కా.. ఈ రూల్స్ పాటిస్తే చాలు.. నిమిషాల్లోనే అకౌంట్లో డబ్బులు..



టీ20 వరల్డ్ కప్ 2026 ఫైనల్ కోసం ఇండియా జం న్యూజిలాండ్ మ్యాచ్‌కు అభిమానులు ఎదురుచూస్తుండగా, విమాన టిక్కెట్ల కొరత, ధరల పెరుగుదల సమస్యగా మారింది. దీనికి పరిష్కారంగా భారతీయ రైల్వే న్యూఢిల్లీ, ముంబైల నుండి అహ్మదాబాద్‌కు ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ఇండియా వర్సెస్ న్యూజిలాండ్ మధ్య టీ20 వరల్డ్ కప్ 2026 ఫైనల్ మ్యాచ్ కోసం క్రికెట్ అభిమానులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. ఆదివారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరగనున్న ఈ గ్రాండ్ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా చూడాలని వేలాది మంది క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే మ్యాచ్ సమీపిస్తున్న కొద్దీ విమాన టిక్కెట్లు అందుబాటులో లేకపోవడం, అలాగే విమాన ఛార్జీలు భారీగా పెరగడం అభిమానులకు పెద్ద సమస్యగా మారింది. చాలా మంది అభిమానులు అహ్మదాబాద్‌కు వెళ్లాలనే ఆశను వదులుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఈ పరిస్థితిని గుర్తించిన భారతీయ రైల్వే అభిమానులకు పెద్ద ఉపశమనం కలిగించే నిర్ణయం తీసుకుంది. నార్తర్న్ రైల్వే న్యూఢిల్లీ నుంచి అహ్మదాబాద్ (సబర్మతి) వరకు ప్రత్యేక రైలును నడుపుతున్నట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేక రైలు మార్చి 7న రాత్రి 11:45 గంటలకు న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ నుంచి బయలుదేరుతుంది. మొత్తం 19 కోచ్‌లతో నడిచే ఈ రైలులో ప్రధానంగా థర్డ్-ఏసీ, సెకండ్-ఏసీ కోచ్‌లు ఏర్పాటు చేశారు. దీని వల్ల అభిమానులు తక్కువ ఖర్చుతో సౌకర్యవంతంగా అహ్మదాబాద్ చేరుకునే అవకాశం లభిస్తుంది. అదే సమయంలో మహారాష్ట్ర ప్రాంతం నుంచి కూడా పెద్ద సంఖ్యలో అభిమానులు అహ్మదాబాద్‌కు వెళ్లే అవకాశం ఉండటంతో వెస్టర్న్ రైల్వే ముంబై ఉ అహ్మదాబాద్ మధ్య ప్రత్యేక రైలు నడిపే ఏర్పాట్లు చేసింది.సెమీ ఫైనల్లో ఇంగ్లాండ్‌ను 7 పరుగుల తేడాతో ఓడించి భారత్ ఫైనల్‌లోకి ప్రవేశించిన విషయం తెలిసిందే. మరోవైపు న్యూజిలాండ్ బలమైన సౌతాఫ్రికాను ఓడించి టైటిల్ పోరులోకి వచ్చింది. 2023 వన్డే వరల్డ్ కప్‌లో ఇదే గ్రౌండ్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో టీమిండియా ఓటమి పాలైంది. ఆ ఓటమి జట్టుతో పాటు యావత్ దేశాన్ని తీవ్ర ఆవేదనకు గురిచేసింది.

# వ్యాపారం

## తన జీవితాన్ని ప్రభావితం చేసిన మహిళలను గుర్తుచేసుకుంటూ.. గౌతమ్ అదానీ



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గౌతమ్ అదానీ తన జీవితాన్ని, విలువలను తీర్చిదిద్దిన మహిళలను గుర్తు చేసుకున్నారు. ఆ మహిళలను తన ఉన్నతికి సాక్షులుగా అభివర్ణించారు. లింక్డ్ఇన్‌లో ఒక భావోద్వేగ పోస్ట్ చేసిన గౌతమ్ అదానీ, తన కుటుంబంలోని మహిళల ప్రభావం తనపై ఎంతగానో ఉందో వివరించారు. తన జీవితం, బాధ్యతలు, దేశ నిర్మాణంపై కొత్త దృక్పథాన్ని అందించడంలో వారి పాత్ర ముఖ్యమైనదని అదానీ పేర్కొన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గౌతమ్ అదానీ తన జీవితాన్ని, విలువలను తీర్చిదిద్దిన మహిళలను గుర్తు చేసుకున్నారు. ఆ మహిళలను తన ఉన్నతికి సాక్షులుగా అభివర్ణించారు. లింక్డ్ఇన్‌లో ఒక భావోద్వేగ పోస్ట్ చేసిన గౌతమ్ అదానీ, తన కుటుంబంలోని మహిళల ప్రభావం తనపై ఎంతగానో ఉందో వివరించారు. తన జీవితం, బాధ్యతలు, దేశ నిర్మాణంపై కొత్త దృక్పథాన్ని అందించడంలో వారి పాత్ర ముఖ్యమైనదని అదానీ పేర్కొన్నారు.

పిల్లలందరికీ, తల్లి వారి మొదటి గురువు. అదేవిధంగా, గౌతమ్ అదానీ తల్లి అతనికి మొదటి గురువు. అతని తల్లి ప్రభావం చెక్కుచెదరకుండా ఉంది. అదానీ తన తల్లి నుండి భారతీయ పౌరాణిక కథలను వింటూ పెరిగారు. ఆ కథలు పాఠ్యపుస్తకాలలో ఉన్న విలువల కంటే చాలా ఉన్నతమైన విలువలను పెంపొందించాయి. తన తల్లి చెప్పే ఈ కథలే అతనిలో ధైర్యం, త్యాగం, కర్తవ్యం, విశ్వాసానికి విత్తనాలను నాటాయని అదానీ గుర్తుచేసుకున్నారు. తన తల్లి 16 సంవత్సరాల వయసులో ఇల్లు వదిలి ముంబైకి వెళ్లి, సొంతంగా ఏదైనా సాధించాలనే దృఢ సంకల్పంతో, తన కొడుకును అనిశ్చిత భవిష్యత్తు ఉన్న ప్రపంచంలోకి పంపించే ధైర్యం ఎలా వచ్చిందో అని అదానీ భావోద్వేగానికి లోనయ్యారు. గౌతమ్ అదానీ తన భార్య ప్రీతి అదానీని 'నా మనస్సాక్షి కీపర్' అని అభివర్ణించారు. దంతవైద్యురాలైన ప్రీతి అదానీ విద్య, ఆరోగ్య సంరక్షణ, స్థిరమైన జీవనం, సమాజ అభివృద్ధిపై దృష్టి సారించే అదానీ ఫౌండేషన్ స్థాపన ద్వారా 22 రాష్ట్రాలలో కోటి మందికి పైగా ప్రజల జీవితాలను మార్చిన శక్తి ఆమె సొంతం అన్నారు. అలాగే, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గౌతమ్ అదానీ తన ఇద్దరు కోడళ్లు పరిధి, దివా చేస్తున్న కృషిని ప్రశంసించారు.

# క్రీడలు

## వెల్ డన్ ఛాంపియన్స్.. చాలా గర్వంగా ఉంది.. టీమిండియా గెలుపుపై ప్రధాని మోదీ ప్రశంసలు..






వెల్ డన్ ఛాంపియన్స్.. చాలా గర్వంగా ఉంది.. టీమిండియా గెలుపుపై ప్రధాని మోదీ ప్రశంసలు.. అహ్మదాబాద్ వేదికగా టీమిండియా సరికొత్త చరిత్రను లిఖించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది అభిమానుల నిరీక్షణకు తెరదించుతూ.. న్యూజిలాండ్‌ను చిత్తు చేసిన మూడోసారి టీ20 ప్రపంచ కప్‌ను ముద్దాడింది. ఈ చారిత్రాత్మక విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేస్తూ, భారత క్రికెటర్లపై ప్రశంసల జల్లు కురిపించారు.

భారత క్రికెట్ జట్టు మరోసారి గర్జించింది.అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్ పోరులో న్యూజిలాండ్‌ను చిత్తు చేస్తూ భారత్ మూడోసారి ఎ20 ప్రపంచ కప్‌ను ముద్దాడింది. ఈ విజయంతో భారత్ కేవలం ట్రోఫీని గెలవడమే కాకుండా సొంత గడ్డపై టైటిల్ సాధించిన తొలి జట్టుగా సరికొత్త చరిత్ర సృష్టించింది. ఈ చారిత్రాత్మక విజయంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. మూడోసారి విశ్వవిజేతగా నిలిచిన టీమిండియాను ఆయన ఆకాశానికెత్తారు. ఈ విజయం కేవలం క్రీడా విజయం మాత్రమే కాదని.. 140 కోట్ల భారతీయుల ఆకాంక్షలకు, ఆత్మవిశ్వాసానికి నిదర్శనమని ప్రధాని కొనియాడారు.

ఛాంపియన్లకు మోదీ అభినందనలు

సోషల్ మీడియా వేదికగా స్పందించిన ప్రధాని మోదీ, భారత క్రికెటర్ల నైపుణ్యాన్ని అభినందించారు. "ఛాంపియన్స్.. మీ అద్భుతమైన నైపుణ్యం, దృఢ సంకల్పం దేశాన్ని గర్వపడేలా చేశాయి. ఈ విజయం ప్రతి భారతీయుడి హృదయాన్ని ఆనందంతో నింపింది. వెల్ డన్ టీమిండియా" అని ప్రధాని ట్వీట్ చేశారు.

కేంద్ర మంత్రుల అభినందనలు

ప్రధానితో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా జట్టు విజయాన్ని అభినందించారు. "ఎంత అద్భుతమైన విజయం.. ప్రపంచ ఛాంపియన్లకు సెల్యూట్.. మీ అసాధారణ ప్రదర్శన దేశానికి గర్వాన్ని తెచ్చిపెట్టింది" అని హోంమంత్రి అమిత్ షా ట్వీట్ చేశారు. మన క్రికెటర్లు తమ అద్భుత నైపుణ్యంతో దేశాన్ని ప్రపంచ స్థాయిలో గర్వపడేలా చేశారని రాజ్‌నాథ్ సింగ్ కొనియాడారు.

## నాడు 176.. నేడు 255.. టీ20 వరల్డ్ కప్ ఫైనల్ హిస్టరీలో ఇదే బిగ్గెస్ట్ స్కోరు




అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం సాక్షిగా టీమిండియా పరుగుల ప్రళయం సృష్టించింది. 2026 టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 255 పరుగులు చేసింది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం సాక్షిగా టీమిండియా పరుగుల ప్రళయం సృష్టించింది. 2026 టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 255 పరుగులు చేసింది. ఇది టీ20 ప్రపంచకప్ ఫైనల్ చరిత్రలోనే అత్యధిక స్కోరు. ఈ క్రమంలో గత రికార్డులను భారత్ బూడిద చేసింది. గతంలో టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో అత్యధిక స్కోరు రికార్డు భారత్ పేరునే ఉండేది. 2024లో సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్‌లో విరాట్ కోహ్లీ అద్భుత ఇన్నింగ్స్ సాయంతో భారత్ 176/7 పరుగులు చేసింది. ఆ మ్యాచ్‌లో భారత్ విజయం సాధించి కప్పు గెలిచింది. అయితే, నేడు సూర్య సేన ఆ స్కోరు కంటే ఏకంగా 79 పరుగులు అదనంగా జోడించి 255 పరుగుల భారీ స్కోరును బోర్డుపై పెట్టింది.

భారత యంగ్ బ్యాటర్ల విధ్వంసం:

అభిషేక్ శర్మ: కేవలం 18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాది పవర్‌ప్లేలో కివీస్‌కు చుక్కలు చూపించాడు. మొత్తంగా 21 బంతుల్లో 52 పరుగులు చేశాడు.

సంజూ శామ్సన్: తన కెరీర్ లోనే అత్యుత్తమ ఫామ్‌లో ఉన్న సంజూ, వరుసగా మూడో హాఫ్ సెంచరీతో చెలరేగాడు. 89 పరుగుల వద్ద అవుట్ అయి సెంచరీ మిస్ చేసుకున్నా, కివీస్ బౌలర్లను ఉతికి ఆరేశాడు.

ఇషాన్ కిషన్: మిడిల్ ఓవర్లలో ఇషాన్ కిషన్ (54) మెరుపు ఇన్నింగ్స్‌తో రన్ రేట్ తగ్గకుండా చూశాడు.

శివమ్ దూబే: ఆఖరి ఓవర్లో జేమ్స్ నీషమ్ బౌలింగ్‌లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 24 పరుగులు పిండుకుని స్కోరును 250 దాటించాడు.

న్యూజిలాండ్ బౌలర్లలో జేమ్స్ నీషమ్ ఒకే ఓవర్లో 3 వికెట్లు తీసి భారత్‌ను దెబ్బకొట్టాలని చూసినా, దూబే హిట్టింగ్ ముందు అది సాధ్యం కాలేదు. ఇప్పుడు కివీస్ విజయానికి 256 పరుగులు చేయాలి. ఇంతటి భారీ లక్ష్యాన్ని ఫైనల్ ఒత్తిడిలో ఛేధించడం అసాధ్యమనే చెప్పాలి.

# డెంటల్ డాక్టర్ శర్మాజీ పాలనురుగు సౌందర్యం



స్టన్నింగ్ అప్పియరెన్స్ తో మైండ్ బ్లాక్ చేయడం ఎలానో సౌందర్య శర్మనే అడగాలి. రక్తాంచల్ వెబ్ సిరీస్ తో ఈ భామ పేరు మార్మోగింది. రక్తాంచల్ పార్ట్ 1, 2 లో ఈ అమ్మడి నటనకు యువతరం బాగా కనెక్టయిపోయారు. వరుసగా బోల్డ్ ఫోటోషూట్లతో మతులు చెడగొట్టే ఈ బ్యూటీ ఇటీవల బాలీవుడ్ లో బిజీ ఆర్టిస్టుగా మారింది. తాజాగా సౌందర్య షేర్ చేసిన మరో హాట్ ఫోటోషూట్ వెబ్ ని షేక్ చేస్తోంది. ఈ ఫోటోషూట్ లో సౌందర్య పాలనురుగు దేహశిరులు స్పెషల్ ట్రీట్ గా మారాయి. బ్యూటీ విత్ మైండ్ అంటే సౌందర్య శర్మ అనే విషయం తెలిసింది కొద్దిమందికే. రక్తాంచల్ వెబ్ సిరీస్‌లో హాట్‌నెస్ కంటెంట్ తో కళ్లు చెదిరే ట్రీటిచ్చిన ఈ బ్యూటీ ఒక క్వాలిఫైడ్ డెంటిస్ట్ అనే సంగతి తక్కువ మందికి తెలుసు. డాక్టర్ల కుటుంబం నుంచి వచ్చిన సౌందర్య మెడిసిన్ పూర్తి చేసింది. సౌందర్య సర్టిఫైడ్ డెంటిస్ట్ .. నటనలోకి రాకముందు ఢిల్లీలో ప్రాక్టీస్ చేసింది. ఓ ఇంటర్వ్యూలో సౌందర్య మాట్లాడుతూ- నేను ఒక సర్టిఫికేట్ డెంటిస్ట్‌ని, ఢిల్లీలో క్లినిక్ కూడా ఉంది. నేను నటిని కావాలనే నా కలల కోసం దానిని వదులుకున్నాను. నేను కొంతకాలం ప్రాక్టీస్ చేశాను.. ఇంటర్న్‌షిప్ పూర్తి చేసాను అని తెలిపింది. నటిగా మారడానికి ప్రేరేపించిన అంశం ఏమిటి? అని ప్రశ్నిస్తే... సౌందర్య ఇలా చెప్పింది, నేను చదువులో బాగానే మెరిట్‌తో ఉన్నాను.. మా కుటుంబంలో అందరూ ఉన్నతవిద్యావంతులు. డాక్టర్, ఇంజనీర్ లు ఉన్నారు. కానీ నేను నటిని అవుతానని కలలో కూడా అనుకోలేదు. ఎల్లపుడూ పాటలను చూసి ఆకర్షితురాలిని అయ్యేదానిని. కెమెరా ముందు నటులు ఎలా చేస్తారో చూసి ఆశ్చర్యపోయాను. నేను హాలీవుడ్ చిత్రాలను చూడటం ప్రారంభించాను. చివరికి నటిగా మారాను అని తెలిపింది. సౌందర్య 2017లో బాలీవుడ్ చిత్రం రాంచీ డైరీస్%-%తో తన నటనా జీవితాన్ని ప్రారంభించింది. దీనిని ప్రముఖ నటుడు అనుపమ్ ఖేర్ నిర్మించారు. ఆ తర్వాత రక్తాంచల్ సిరీస్ తో తన పేరు మార్మోగిపోయింది. కంట్రీ మాఫియా, కర్మ యుద్ అనే సిరీస్ లలోను నటించింది. ఇప్పుడు బాలీవుడ్ లో ఫుల్ బిజీ ఆర్టిస్టుగా కెరీర్ ని సాగిస్తోంది.



# రోజుకో బికినీ పిక్

## హీట్ పెంచుతున్న

# హాట్ బ్యూటీ

హిందీ టీవీ నటిగా మంచి గుర్తింపు దక్కించుకుని అక్కడ నుండి బాలీవుడ్ లో వరుసగా హాట్ బ్యూటీ క్రేజ్ తో సినిమాలు చేస్తున్న మౌని రాయ్ ఇటీవల బ్రహ్మాస్త్ర సినిమాలో మంచి పాత్రను పోషించి ఆకట్టుకున్న విషయం తెల్సిందే. తాజాగా ఈ అమ్మడి జోరు మరింతగా పెరిగే విధంగా సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ దక్కింది. ఈ మధ్య కాలంలో ఈ అమ్మడు రెగ్యులర్ గా సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తోంది. ముఖ్యంగా రోజు కూడా బికినీ పిక్స్ తో హీట్ పెంచుతోంది. అసలే సమ్మర్ వేడిని తట్టుకోలేక పోతున్నాం అంటే ఈ అమ్మడి యొక్క హాట్ ఫోటోలతో క్రియేట్ అవుతున్న హీట్ తట్టుకోలేక పోతున్నాం అంటూ నెటిజన్స్ ఈ బికినీ ఫోటోలకు కామెంట్స్ చేస్తున్నారు.

క్యూంకీ సాస్ భీ కభీ బహూ థీ సీరియల్ లోని కృష్ణ తులసి పాత్రలో నటించి మెప్పించింది. ముఖ్యంగా ఈమె నాగిన్ సీరియల్ లో చేసిన శివన్యా మరియు శివాంగీ పాత్రలతో దేశవ్యాప్తంగా పాపులారిటీని సొంతం చేసుకుంది. ఆ పాపులారిటీతోనే బ్రహ్మాస్త్ర సినిమాలో ఈ అమ్మడికి విలన్ రోల్ దక్కింది.ఇదే రేంజ్ లో బికినీ ఫోటోలను షేర్ చేస్తూ ఉంటే ముందు ముందు ఈమె యొక్క అందాల ఆరబోతకు అంతా ఫిదా అవ్వడం మాత్రమే కాకుండా సౌత్ లో కూడా వరుసగా ఆఫర్లు దక్కే అవకాశం ఉంది అంటూ టాక్ వినిపిస్తుంది. ఆకట్టుకునే ఈ అమ్మడి బికినీ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి.

# అనుష్క కంటే ముందు విరాట్‌తో రెండేళ్లు ప్రేమలో?



విరాట్ కోహ్లీ- అనుష్క శర్మ జంట ప్రేమాయణం, పెళ్లి అంతా ఒక అందమైన కల. ఇప్పుడు ఈ జంటకు ఒక కుమార్తె కూడా ఉంది. వన్ ఫైన్ డే డెస్టినేషన్ వెడ్డింగ్ తో ఒకటయ్యే ముందు ఈ జంట షికార్లు నిరంతరం మీడియా హెడ్ లైన్స్ లో నిలిచేవి. అయితే విరాట్ ఒక్కరితోనే డేటింగ్ చేసాడా? అనుష్కను ప్రేమించక ముందు ఎవరితోను డేటింగ్ చేయలేదా? అంటే దానికి సమాధానం ఇక్కడ ఉంది. బాలీవుడ్ ట్యాలెంటెడ్ గర్ల్ అనుష్క శర్మతో డేటింగ్ ప్రారంబించక ముందు విరాట్ మనసు దోచిన మరో అందగత్తె కూడా ఉంది. ఈ బ్యూటీ పేరు ఇజబెల్లా లైట్. ఈ విదేశీ అందగత్తెకు విరాట్ అత్యంత సన్నిహితుడు. బాలీవుడ్ స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా కూడా తనకు స్నేహితుడు అని ఇజబెల్లా పలుమార్లు వెల్లడించింది. కానీ ఆ ఇద్దరిలో ఎవరిని ప్రేమించింది? అనే విషయాన్ని కూడా ఓ ఇంటర్వ్యూలో ఓపెనైంది.పురాణీ జీన్స్‌లో తనూజ్ విర్వాణితో కలిసి నటించిన జాబెల్లె లైట్ అందానికి భారతీయులు ఫిదా అయిపోయారు. కాలక్రమంలో కరణ్ జోహార్ కాఫీ షోలో ఇజబెల్లా ప్రత్యక్షమైంది. విరాట్ తో స్నేహాన్ని ఈ బ్యూటీ ఖండించలేదు. అలాగే సిద్ధార్థ్ మల్హోత్రా స్నేహితుడు అని కూడా తెలిపింది. ఇప్పటికీ తాము కలుస్తుంటామని వెల్లడించింది. నా మగ స్నేహితుల మీద ఈ రకమైన శ్రద్ధ .. ఇప్పటికి మూడు అనుభవాలతో ముడిపడి ఉన్నాయి. కానీ నేను చాలా ఇబ్బందిగా భావిస్తున్నాను. నేను నా పని గురించి తప్ప ప్రతిచోటా కనిపించాలని వినిపించాలని కోరుకునే అమ్మాయిని కాదు... అని తెలిపింది. ఇజాబెల్లె తన జీవితంపై మీడియా అసత్యాలు రాసిందని వాపోయింది. మీడియాలోని కొన్ని వర్గాలు నా గురించి చాలా ఎక్కువ ప్రచారం చేసాయి. ఆ పుకార్లేవీ నిజాలు కావు... ఫరవాలేదులే... నేను ఈ వృత్తిలో ఉన్నాను. అక్కడ ప్రజలు నా జీవితం గురించి ఆసక్తిగా ఉంటారు. ఇది నా పనిలో భాగం కాబట్టి నేను అర్థం చేసుకున్నాను... అని అన్నారు. తొలి చిత్రం పురాణీ జీన్స్ సహనటుడు తనున్ విర్వాణితో లింక్-అప్ పుకార్లు కూడా ఉన్నాయి. కానీ వాటిని ఇజబెల్లే ఖండించింది. తనుజ్ నా సహనటుడు.. మేము పురాణి జీన్స్ కోసం వర్క్‌షాప్‌లను ప్రారంభించినప్పటి నుండి నిజంగా మంచి స్నేహితులం అయ్యాము. మేం ఎల్లప్పుడూ ఒకరినొకరు కలుస్తాము. అతని తల్లిదండ్రులు కూడా నాకు తెలుసు. వారు నాకు చాలా మంచి కుటుంబం వంటి వారు. అంతకు మించి ఏదీ లేదు అని తెలిపింది. క్రికెటర్ విరాట్ కోహ్లీతో డేటింగ్ చేస్తున్నట్టు ఇజాబెల్లె అంగీకరించింది. నేను ఇండియా వచ్చినప్పుడు నా మొదటి భారతీయ స్నేహితుల్లో విరాట్ ఒకడు. మేము చాలా కాలం పాటు డేటింగ్ చేసాము.



దాదాపు రెండేళ్లు కలిసి ఉన్నాం. కానీ మేము దానిని పబ్లిక్ చేయదలచుకోలేదు. కాబట్టి విరాట్ తో నాకు సంబంధం ఉంది. కానీ సిద్ధార్థ్ నాకు స్నేహితుడు మాత్రమే.. మేం కలిసి సమయాన్ని కూడా గడుపుతాము... అని నిజాయితీగా మాట్లాడింది.

## అక్కడి టాటూ చూపిస్తూ

# మత్తెక్కిస్తున్న దివి

తెలుగు బిగ్ బాస్ ద్వారా పాపులారిటీని దక్కించుకున్న ముద్దుగుమ్మ దివి. ఈ అమ్మడు బిగ్ బాస్ కు ముందు చాలా సినిమాల్లో నటించింది. కానీ ఏ ఒక్క సినిమా కూడా గుర్తింపు తెచ్చి పెట్టలేక పోయింది.

అంతే కాకుండా ఈ అమ్మడు సోషల్ మీడియాలో అప్పుడు కూడా యాక్టివ్ గా ఉండేది.. కానీ ఇప్పుడు మాత్రమే ఈ అమ్మడి యొక్క అందాల ఆరబోత ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

చీర కట్టులో.. మోడ్రన్ డ్రెస్ లో.. లంగా ఓనీలో ఇలా అన్ని రకాల డ్రస్ ల్లో కూడా ఈ అమ్మడు అందాల ఆరబోత చేస్తూ పిచ్చెక్కిస్తోంది. ముఖ్యంగా దివి నడుము నాభి అందం చూపిస్తూ షేర్ చేసిన ఫోటోలు ఎక్కువ శాతం సోషల్ మీడియాలో నెటిజన్స్ దృష్టిని ఆకర్షిస్తూ ఉంటాయి. ఈసారి తన ఎద భాగంకు పైన ఉన్న టాటూను చూపిస్తూ కవ్విస్తూ ఈ ఫోటో షూట్స్ తో రెచ్చగొడుతోంది. ముద్దుగుమ్మ దివి యొక్క అందాల ఆరబోత విషయంలో తనకు తానే సాటి అంటూ మళ్లీ నిరూపించుకుంది. ఆకట్టుకునే ఫిజిక్ తో పాటు మంచి అందం ఉన్న దివికి అదృష్టం కలిసి రాకపోవడంతో స్టార్స్ కు జోడీగా అవకాశాలు రావడం లేదు అంటూ అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలుగు బిగ్ బాస్ తర్వాత ఈ అమ్మడికి మంచి పాపులారిటీ పెరిగి సిరీస్ లు మరియు చిన్న సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంటుంది. ఈ అమ్మడి అందంకు ఇతర భాషల్లో బ్రహ్మరథం పట్టే అవకాశాలు ఉన్నాయి. అటుగా ఏమైనా ప్రయత్నాలు చేస్తుందేమో చూడాలి.

Printed, Published and Owned by J BHASKER, and Printed at Sunday Printing Press, H.No.361, Bhagyalaxmi Colony, Quthbullapur, MEDCHAL MALKAJGIRI, Telangana- 500054. and Published from H.No.3-87, Gangaram, Marepalli, Kondapur, SANGAREDDY, TELANGANA - 502306.. Editor: J BHASKER. PRGI NO : TGTEL/25/A3369 Email: samastaprakshalanam@gmail.com. Phone No: 9959479375, 9398191920.